### ఘనంగా ఆషాఢ బోనాల ఉత్సవాల నిర్వహణ

హైదరాబాద్,తెలంగాణలో ఆషాఢ బోనాల ఉత్సవాలనుల ఈ ఏడాది ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఇందుకోసం ఉత్సవాల కోసం ప్రభుత్వం రూ.20 కోట్లు మంజూరు చేసింది. ఈ విషయాన్ని మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. దేవదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఈ ఉత్సవాలను నిర్వహించాలని దేవాదాయ శాఖ అధికారులను మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. గోల్కొండ కోటలో బోనాల జాతర ఉత్సవాలపై మంత్రులు కొండాసురేఖ, పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించారు. మీటింగ్ కి అటెండ్ కానీ అధికారులపై మంత్రి కొండా సురేఖ సీరియస్ అయ్యారు. మీటింగ్ కు రాని అధికారులకు మెమోలు ఇష్యూ చేయాలని ఆదేశించారు. లక్షల మంది జరుపుకునే పండుగకు సంబంధించి మీటింగ్ పెడితే. మంత్రులు, మేయర్ వస్తే అధికారులు రారా అని ప్రశ్నించారు. గోల్కొండ కోటలో 9 వారలు బోనాలు సమర్పించే భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు మంత్రి. ప్రతి ఆదివారం, మంగళవారం, గురువారం భక్తులు వస్తారని తెలిపారు.


# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :114 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శుక్రవారం 28-06-2024 | పేజీలు:4 వెల: 2.00


## ఫిరాయింపులకు ఆధ్యుడు కెసిఆరే... రేవంత్ రెడ్డి



ఢిల్లీ : పలు శాఖలకు మంత్రులు లేరని బిఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారని, అయితే రాష్ట్రంలోని అన్ని శాఖలకు మంత్రులు ఉన్నారని స్పష్టం చేశారు. విద్యాశాఖ తన వద్దే ఉందన్నారు. ఇతర రాష్ట్రాల కంటే ఇక్కడి మంత్రులు మెరుగ్గా ఉన్నారో లేదో చూడాలని హితవు పలికారు. ఢిల్లీలో నేడు మీడియా సమావేశంలో మాట్లాడుతూ , తెలంగాణలో ఏ శాఖలు ఖాళీగా లేవన్నారు. అన్ని శాఖలకు సమర్థవంతమైన మంత్రులు ఉన్నారన్నారు.

ప్రభుత్వాన్ని పడగొట్టడమే కెసిఆర్ భావదారిద్ర్యం..

ప్రభుత్వాన్ని పడగొట్టాలనుకోవడమే కేసీఆర్ భావదారిద్ర్యం అని సీరియస్ అయ్యారు. కేసీఆర్‌కు ఇప్పటికీ కనువిప్పు కలగలేదన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాలకు కేసీఆర్‌ను ఆహ్వానించామన్నారు. రాష్ట్రావతరణ దినోత్సవంలో మాట్లాడే అవకాశం ఇవ్వలేదని ఆరోపిస్తున్నారని మండిపడ్డారు. ఫిరాయింపులను ప్రోత్సహించిందే కేసీఆర్ అన్నారు. గతంలో 61 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కేసీఆర్ లాక్కున్నారని గుర్తు చేశారు. ఫిరాయింపులను ప్రోత్సహించినందుకు కేసీఆర్ ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేశారు.

జీవన్ రెడ్డి సేవలను వినియోగించుకుంటాం

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ చేరికతో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అలకబూనిన అంశంపై రేవంత్ మాట్లాడుతూ, జీవన్ రెడ్డి అనుభవాలను పార్టీ వినియోగించుకుంటుందన్నారు. జీవన్ రెడ్డి చర్యల వల్ల కాంగ్రెస్‌కు నష్టం జరగాలని చూశారన్నారు.కాంగ్రెస్ పట్ల జీవన్ రెడ్డికి ఉన్న నిబద్ధత వారికి అర్థం కాదని పరోక్షంగా బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. హైకమాండ్ హామీతో . జీవన్ రెడ్డి సలహాలు ఎప్పుడూ తీసుకుంటామన్నారు.

త్వరలో కొత్త పిసిపి అధ్యక్షుడు

కొత్త పీసీసీ చీఫ్‌ను నియమించాలని హై కమాండ్‌కు చెప్పినట్లు రేవంత్ వెల్లడించారు. మూడేళ్ల తన పదవి కాలం ముగిసిందన్నారు. సమర్థవంతమైన నాయకుడికి పార్టీ బాధ్యతలు అప్పగించాలన్నారు. అభివృద్ధి పనుల కోసం మంత్రులు కేంద్ర మంత్రులను కలుస్తున్నారని క్లారిటీ ఇచ్చారు. ఏకకాలంలో రుణమాఫీ అమలుకు ప్రయత్నిస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. ఏపీ, తెలంగాణ వివాదాల గురించి స్పందిస్తూ.. ఇరు రాష్ట్రాల మధ్య సమస్యలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకుంటామన్నారు.

సజావుగా ఎన్నికలు నిర్వహించాం..

రాష్ట్రంలో సజావుగా ఎన్నికలు నిర్వహించామని, ఎన్నికల నిర్వహణపై కేంద్రం కూడా తమ ప్రభుత్వంపై ఎటువంటి ఆరోపణలు చేయలేదన్నారు. ఇదే సమయంలో ఏపిలో 50మందికి పైగా అధికారులపై ఆరోపణలు రావడంతో బదిలీలు అయ్యారని గుర్తు చేవారు. ఎన్నికల నిర్వహణపై రాజకీయ ప్రత్యర్థులు ఆరోపణలు చేయలేకపోయారన్నారు. రాష్ట్రంలో రాజకీయ ప్రేరేపిత కేసు ఒక్కటీ పెట్టలేదని సీఎం క్లారిటీ ఇచ్చారు.

విద్యుత్ విచారణ కమిషన్ పై..

విద్యుత్‌పై విచారణ కమిషన్‌ను తాము ప్రతిపాదించలేదన్నారు. మంత్రి వర్గంపై ఎలాంటి చర్చ జరగలేదన్నారు. ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేయొద్దన్నారు. ఆరు గ్యారంటీలను తప్పకుండా పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. జగిత్యాల అభివృద్ధి కోసమే ఎమ్మెల్యే సంజయ్ కాంగ్రెస్‌లో చేరారన్నారు.

## రెండు లక్షల రుణమాఫీ చేసి చూపిస్తాం...





హైదరాబాద్,కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు డబ్బులు ఇవ్వదు ఇవ్వదు అని ప్రచారం చేశారు, మేము ఒకేసారి 7,500 కోట్లు రైతుల ఖాతాలో జమ చేశాం.. ఇప్పుడు రైతు రుణమాఫీ చేయరు.. చేయరు ..అని ప్రచారం చేస్తున్నారు.. ఇది ఇందిరమ్మ ప్రభుత్వం, ప్రజల ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని చేసి చూపిస్తామని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం కొత్తగూడెం పట్టణంలో తాగునీరు, రహదారులకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన స్థానికంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఎన్ని రకాల ఆటంకాలు ఉన్నా.. రెండు లక్షల రైతు రుణమాఫీ అమలు చేసి చూపిస్తామని, ఆగస్టు కాదు అంతకన్నా ముందే చేసి చూపిస్తాం, ఈ కార్యక్రమాన్ని ఎవరు ఆపలేరని ఆయన అన్నారు.ఇక రైతు భరోసా విషయానికొస్తే ఎవరికి ఇవ్వాలి, ఎలా పంపిణీ చేయాలి అన్నది ప్రజల నుంచి అభిప్రాయం సేకరించి, విధి విధానాలు రూపొందించి, అసెంబ్లీలో చర్చకు పెట్టి చట్టం చేసి కచ్చితంగా రైతు భరోసా ఈ రాష్ట్ర రైతులకు అందజేస్తామన్నారు. ప్రజల సొమ్ము నిరుపయోగం కాకుండా, ప్రజల డబ్బుకు జవాబుదారీగా ఉంటామన్నారు. గత పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన నాయకులు ఖజానాను దోపిడీ చేశారు, ఎవరికి పడితే వారికి పంచారు.. 7 లక్షల కోట్ల అప్పు చేసి పారిపోయారని విమర్శించారు.ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం మాత్రం రూపాయి రూపాయి పోగు చేసి అర్థవంతంగా ప్రభుత్వ నిధులను ఖర్చు చేస్తుందన్నారు. సంపదను సృష్టిస్తాం.. ఆ సంపదను రాష్ట్ర ప్రజలకు పంచుతామని ధీమా వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ పేరుతో రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి గత పదేళ్ళు పాలించిన వారు 42వేల కోట్లు అప్పు తెచ్చారు, అయినా ఇంటింటికి తాగునీరు రాని దుస్థితి నెలకొందని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు. కొత్తగూడెం పట్టణంలో తాగునీటి సరఫరాకు 150 కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం వచ్చిందని, నల్గొండ జిల్లాలోని ఆలేరు నియోజకవర్గానికి 150కోట్లతో తాగునీరు అందించాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. కొత్తగూడెం, పాల్వంచ రెండు పట్టణాలను కలుపుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు అవకాశం ఉంటే తప్పకుండా మంత్రివర్గం దృష్టికి తీసుకువెళ్లి ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.కొత్తగూడెం పట్టణానికి ఒకటే దారి ఉంది.. ట్రాఫిక్ జామ్ అయితే ఇబ్బందులు ఏర్పడతాయి%ౌ% ఈ సమస్య పరిష్కారానికి బైపాస్ రోడ్డు నిర్మాణానికి గానూ స్థల సేకరణ కూడా పూర్తయిందని తెలిపారు. ఆర్ఓబీ నిర్మాణానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిధులు మంజూరు చేశారని, రాష్ట్రవ్యాప్తంగా ఆర్వోబీల నిర్మాణానికి రోడ్లు భవనాల శాఖ మంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. కావలసినంత స్థలం, నీరు, బొగ్గు అందుబాటులో ఉన్నందున రామగుండంలో సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్రాజెక్టును నిర్మించేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం, త్వరలోనే శుభవార్త వింటారని డిప్యూటీ సీఎం తెలిపారు.కొత్తగూడెంలో ఐటీ హబ్ నిర్మాణానికి కావలసిన స్థలం ఏర్పాటు చేసేందుకు సింగరేణి యాజమాన్యంతో చర్చిస్తానని, టైర్ టు సిటీ, పారిశ్రామిక ప్రాంతమైన కొత్తగూడెం అభివృద్ధికి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో మాట్లాడి ఐటి హబ్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత పాలకులు సీతారామ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.9000 కోట్లు ఖర్చు చేసి ఒక ఎకరాకు కూడా నీరు ఇవ్వలేకపోయారని విమర్శించారు.ఇందిరమ్మ ప్రభుత్వం రాగానే రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల వివరాలన్నిటిని తెప్పించుకున్నాం, ఆరు నెలల్లో పూర్తి చేయగలిగేవి ఏంటి, ఏడాదిలో, మూడు సంవత్సరాల కాలంలో, ఐదు సంవత్సరాల కాలంలో పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించే అవకాశం ఉన్న అన్ని ప్రాజెక్టులను గుర్తించామని తెలిపారు. వీటినీ ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసి సాగునీరందిస్తాం, త్వరలోనే సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీటిని పారిస్తామన్నారు. రూ.70 కోట్లతో వైరా ప్రాజెక్టుకు లింకు కెనాల్ ను అనుసంధానం చేస్తున్నట్టు వివరించారు.

మంచినీటి సరఫరా అభివృద్ధి పథకంకు శంకుస్థాపన

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అమృత్ 2.0 124.48 కోట్ల నిధుల ద్వారా మంచినీటి సరపరా అభివృద్ధి పథకంకు శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర గౌరవ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు

## విద్యుత్ ఒప్పందాలు : కేసీఆర్ వాదనలో నిజమెంత ?




హైదరాబాద్,కేసీఆర్ హయాంలో తెలంగాణలో అధికారంలో ఉన్న సమయలో యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణాన్ని చేపట్టారు. దాంతో పాటు ఛత్తీస్ ఘడ్ నుండి విద్యుత్ కొనుగోలు చేశారు. అధికధరకు విద్యుత్ కొనుగోలు చేసి అవతవకలకు పాల్పడ్డారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇందు కోసం జస్టిస్ ఎల్. నరసింహారెడ్డితో జ్యుడీషియల్ కమిషన్ ను ఏర్పాటు చేస్తూ 2024 మార్చి 14న ప్రభుత్వం జీవోను జారీ చేసింది.అయితే విద్యుత్ కొనుగోలు, విద్యుత్ కేంద్రాలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ ఎల్. నరసింహారెడ్డి కమిషన్ జీవోను రద్దు చేయాలని కోరుతూ కేసీఆర్ హైకోర్టులో పిటీషన్ వేశారు. దీనికి ముందు కేసీఆర్ ను కమిషన్ ముందు హజరు కావాలని జస్టిస్ ఎల్. నరసింహారెడ్డి కమిషన్ లేఖ రాసింది. ఈ నెల 19న కేసీఆర్ కు కమీషన్ నుండి లేఖ అందింది. వారం రోజుల్లోపుగా కమీషన్ ముందు హజరు కావాలని కోరింది. అయితే జూన్ 25తో వారం రోజుల గడువు పూర్తైంది. దీంతో మరోసారి కమిషన్ నుండి కేసీఆర్ కు లేఖ పంపారు. తన అభిప్రాయాలు చెప్పాలని ఆ లేఖలో కోరారు. కేసీఆర్ తో పాటు అప్పట్లో విద్యుత్ శాఖ మంత్రిగా పనిచేసిన జగదీష్ రెడ్డికి కూడా కమిషన్ లేఖ రాసింది. అయితే అసలు కమిషన్ ఏర్పాటునే బీఆర్ఎస్ నాయకులు తప్పుబడుతున్నారు.విద్యుత్ కొనుగోళ్లు, సరఫరా, ఒప్పందాలు, వివాదాలు అన్నీ విద్యుత్ నియంత్రణ మండలి పరిధిలోనే ఉంటాయని కేసీఆర్ చెబుతున్నారు. జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేసే అధికారం ప్రభుత్వ పరిధిలో లేదన్నది బీఆర్ఎస్ వాదన. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన విద్యుత్ చట్టంలోని 61, 62, 86 సెక్షన్లకు విరుద్ధంగా ఈ జీవో ఉందని, ఈ అంశాలను పరిగణనలోకి తీసుకొని జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేస్తూ జారీ చేసిన జీవోను రద్దు చేయాలని హైకోర్టులో కేసీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. ఛత్తీస్ గఢ్ నుండి విద్యుత్ కొనుగోలుకు సంబంధించి అప్పట్లో టీడీపీ ఎమ్మెల్యేగా రేవంత్ రెడ్డి ఈఆర్సీలోనే తన అభ్యంతరాలను వ్యక్తం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు.ఛత్తీస్ గఢ్ నుండి విద్యుత్ కొనుగోలు విషయమై జస్టిస్ ఎల్. నరసింహారెడ్డిని విచారణ కమిషన్ నుండి తప్పుకోవాలని కోరుతూ కేసీఆర్ ఈ నెల 15న లేఖ రాశారు. తొమ్మిదిన్నర ఏళ్లలో విద్యుత్ రంగంలో చేసిన కృషిని ప్రస్తావించారు. అప్పట్లో తెలంగాణలో ఉన్న విద్యుత్ కొరతను దృష్టిలో ఉంచుకొని ఛత్తీస్ ఘడ్ ప్రభుత్వంతో పీపీఏ చేసుకున్నట్టుగా వెల్లడించారు. ఛత్తీస్ గఢ్ తో విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని తప్పుబట్టే విధంగా జస్టిస్ ఎల్. నరసింహారెడ్డి కమిషన్ మాట్లాడడంపై లేఖలో కేసీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. యాదాద్రి పవర్ ప్లాంట్ ను దామరచర్లలో ఏర్పాటు చేయడానికి గల కారణాలను వివరించారు. విచారణ పూర్తి కాకుండానే మీడియా సమావేశంలో తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను తప్పుబట్టేలా జస్టిస్ ఎల్. నరసింహారెడ్డి మాట్లాడడాన్ని తప్పుపట్టారు. విచారణ కమిషన్ నుండి తప్పుకోవాలని జస్టిస్ ఎల్. నరసింహరెడ్డిని ఆయన కోరారు.ప్రభుత్వాల మధ్య జరిగిన ఒప్పందంలో అవతవకలు ఎలా ఉంటాయని, ఈ లెక్కన అప్పటి చత్తీస్ ఘడ్ కాంగ్రెస్ ముఖ్యమంత్రి రమణ్ సింగ్ కు కూడా నోటీసులు ఇవ్వాలన్నది బీఆర్ఎస్ వాదన. ఈ నేపథ్యంలో కేసీఆర్ పిటీషన్ మీద హైకోర్టు ఎలాంటి ఆదేశాలు ఇస్తుంది అన్నది ఉత్కంఠ రేపుతున్నది.

## రెడ్ బుక్ అనేది కక్ష సాధింపు కాదు.. అధికారులపై చర్యలు..



అమరావతి, రెడ్ బుక్ అనేది కక్ష సాధింపు చర్య కాదని ఏపీ హెూంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. గత ప్రభుత్వంలో నిబంధనలు పాటించని అధికారులపై చర్యలు తీసుకోవడానికి మాత్రమే అని స్పష్టం చేశారు. వైజాగ్ సీపీ డీజీపీ, ఇతర పోలీసులతో గురువారం హెూంమంత్రి అనిత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సోషల్‌మీడియాలో నేటికీ నేనూ బాధితురాలినే అని చెప్పారు. అసభ్య పోస్టులపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.కలిసికట్టుగా పనిచేసి పోలీసుల పనితీరులో మార్పు తీసుకొస్తామని హెూంమంత్రి అనిత అన్నారు. ప్రజలు ధైర్యంగా స్టేషన్‌కు వెళ్లి బాధలు చెప్పుకునేలా భరోసా ఇచ్చారు. మహిళల మిస్సింగ్ కేసులపై దర్యాప్తు జరిగింది. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ భద్రతగా, భరోసాగా ఉండేలా చేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పోలీసు వ్యవస్థను నాశనం చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులొచ్చాయి పోలీసు అకాడమీ నిర్మాణాలు నిర్వహించలేదని. నేటికి విశాఖ జిల్లాలో ఒక పీఎస్ రేకుల షెడ్డులోనే నడుస్తోందని తెలిపారు. విశాఖలో సీపీ కార్యాలయంలో తాకట్టులో ప్రదర్శన. ఇంకా కొన్ని ప్రభుత్వ కార్యాలయాలు తాకట్టు ఉన్నాయని చెప్పారు. ఎస్కార్ట్ వాహనాలు కూడా పనిచేయట్లేదని ఫిర్యాదులు వస్తున్నాయని పేర్కొన్నారు. చాలాచోట్ల సీసీ కెమెరాలు, ప్రింట్ స్కానర్‌లు పనిచేస్తాయని అన్నారు.వైసీపీ ప్రభుత్వంలో ఒక్క కానిస్టేబుల్ ఉద్యోగం కూడా ఇవ్వలేదని.హెూంశాఖకు ఎన్ని నిధులు అవసరమో నివేదిక సిద్ధం చేశామని హెూంమంత్రి అనిత తెలిపారు. ప్రాధాన్యత ప్రకారం కేటాయిస్తూ ప్రణాళికలు అమలు చేయబడ్డాయి. రిక్రూట్‌మెంట్ జరగాలని.. నిధుల కేటాయింపుతో అన్నీ ఉన్నాయని చెప్పారు.

## బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్: మర్డర్లకు ఓల్డ్ సిటీ అడ్డాగా మారిందని గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ నెలలోనే అత్యధికంగా ఓల్డ్ సిటీలో మర్డర్లు జరిగాయని ప్రకటించారు. ఓల్డ్ సిటీలో తెల్లవారుజామున 2, 3, 4 గంటల వరకు దుకాణాలు, హెూటళ్లు తెరిచే ఉంచుతున్నారు. దుస్తులను బంద్ చేయడానికి పోలీసులు వారి విధులు నిర్వర్తిస్తున్నారు. కానీ వారిని ఎంఐఎం నేతలు బెదిరిస్తున్నారు అని ఎమ్మెల్యే రాజాసింగ్ తెలిపారు.ఎంఐఎం నేతలకు పాతబస్తీ అడ్డాగా మారింది. అసదుద్దీన్ ఓవైసీ పార్లమెంట్ పరిధిలోనే ఎక్కువ మర్డర్లు జరుగుతున్నాయి.మర్డర్లను కంట్రోల్ చేయడానికే పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. చార్యలు తీసుకుంటున్న పోలీసులపై ఒత్తిడి ఎందుకు తెస్తున్నట్లు..? వారి ఒత్తిడికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా భయపడుతున్నాడు అని రాజాసింగ్ పేర్కొన్నారు.బాలాపూర్, శాలిబండ, బేగంపేట, మల్లేపల్లి, ఆసిఫ్‌నగర్, కాలాపత్తర్, కాచిగూడ, మేడ్చల్ వంటి ప్రాంతాల్లో దోపిడీ జరుగుతోంది.మేడ్చల్‌లో తెల్లవారుజామున పోలీస్ స్టేషన్ పక్కనే దోపిడీ, మర్డర్ చేశారు. భయం లేకపోవడంతో మర్డర్లు, దోపిడీ చేయొచ్చని ఇంకా చెలరేగిపోతున్నారు. ఇలాంటి జరగవొద్దంటే ముఖ్యమంత్రి భయపడొద్దు.. పోలీసులకు ఫుల్ పవర్స్ ఇవ్వాల'ని రాజాసింగ్ సూచించారు.

### భద్రతాదళాల గాలింపు ముమ్మరం

న్యూఢిల్లీ,భారత వాయుసేన కీలక స్థావరం ఉన్న పఠాన్ కోట్ జిల్లాలో భారీ ఆయుధాలతో ఇద్దరు ఉగ్రవాదులు సంచరిస్తున్నట్లు భద్రతా దళాలు గుర్తించాయి. దీంతో బుధవారం జిల్లాలో హైఅలర్ట్ ప్రకటించారు. పలు గ్రామాల్లో దళాలు గాలింపు చర్యలు చేపట్టాయి. బోర్డర్ రేంజి డీఐజీ రాకేశ్ కుశాల్ మాట్లాడుతూ గత రాత్రి అనుమానాస్పద కదలికలను గుర్తించినట్లు పేర్కొన్నారు. దీంతో ఆ ప్రాంతాన్ని పూర్తిగా చుట్టుముట్టినట్లు తెలిపారు. ఇప్పటికే బీఎస్ఎఫ్, సహా అన్ని సెక్యూరిటీ ఏజెన్సీలకు అలర్ట్‌లు జారీ చేశామన్నారు.

## అన్ని రంగాల్లో దూసుకుపోతున్నాం.. భవిష్యత్ అంతా భారత్ దే..



ఢిల్లీ: అన్ని రంగాల్లో దూసుకుపోతున్నామని, ఒక భవిష్యత్ అంతా భారత్ దేనని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. పార్లమెంటు ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొంది ఎంపీలుగా ప్రమాణస్వీకారం చేసిన వారికి ఈ సందర్భంగా ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు.దేశ ప్రజల విశ్వాసం గెలిచి సభకు ఎన్నికయ్యారని, వారి ఆకాంక్షలను నెరవేరుస్తారని ఆశిస్తున్నానన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో సభ్యులు విజయవంతం అవుతారని ఆశిస్తున్నానన్నారు. ప్రజలు సుస్థిరతకు పట్టం కట్టారు. ప్రపంచమంతా భారత ఎన్నికలను నిశితంగా పరిశీలించిందని రాష్ట్రపతి అన్నారు. పౌర విమానయాన రంగం అనేక మార్పులు తెచ్చామన్నారు. టైర్ 2, 3 నగరాల్లో విమానాశ్రయాలు నిర్మిస్తున్నామన్నారు.సర్వీస్ సెక్టార్లను కూడా ప్రభుత్వం బలపరుస్తోందన్నారు. ప్రపంచంలోనే ఐదవ బలమైన ఆర్థిక శక్తిగా భారత్ ఎదుగుతోందన్నారు. తమ ప్రభుత్వంలోనే భారత్‌ను అత్యున్నత జీవన ప్రమాణాలున్న దేశంగా తీర్చిదిద్దిందన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి భద్రతలకు కట్టుబడి ఉందన్నారు. తమ ప్రభుత్వం 10 ఏళ్లుగా దేశాభివృద్ధి కృషి చేస్తోందన్నారు. అమృత కాలం మొదట్లో 18వ లోక్‌సభ కొలువుదీరిందన్నారు. దేశంలో సంస్కరణలు మరింత వేగంగా పుంజుకుంటాయన్నారు. రీఫార్మ్, ఫర్‌ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ నినాదంతో తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు.ఐటీ నుంచి టూరిజం వరకు అన్ని రంగాల్లో దూసుకుపోతుందన్నారు. వ్యవసాయ ఆధారిత ఉద్యోగాలు పెరుగుతున్నాయన్నారు. ప్రపంచ వృద్ధిలో భారత్ 15 శాతం భాగస్వామ్యం అవుతోందన్నారు. పంటలకు మద్ధతు ధర విషయంలో కట్టుబడి ఉన్నామన్నారు. ఆర్గానిక్ ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతోందన్నారు.ఈసారి ఎన్నికలు ఎంతో ప్రత్యేకమైనవన్నారు. ఈ ఎన్నికల గురించి ప్రపంచమంతా చర్చించుకుందన్నారు. జమ్ము కశ్మీర్‌లో పెద్ద సంఖ్యలో ప్రజలు ఓటేశారన్నారు. దేశంలో మహిళలు పెద్ద సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకోవడం సంతోషమన్నారు.సార్వత్రిక ఎన్నికలు నిర్వహించిన ఈసీకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల విశ్వాసం గెలిచి సభకు ఎన్నికయ్యారని, మీరంతా దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తారని ఆశిస్తున్నానని అన్నారు.

## సంపాదకీయం

**శుక్రవారం 28-06-2024**

# హాల్ ఆఫ్ షేమ్!

తెలంగాణలో ఎప్పటికైనా హాల్ ఆఫ్ ఫేమ్, హాల్ ఆఫ్ షేమ్ పేరుతో రెండు హాళ్లు నిర్మించినట్టయితే ఎవరి చిత్రపటాలను ఉంచాలి? నాకు తోచినంత వరకు హాల్ ఆఫ్ ఫేమ్‌లో కాళోజీ, జయశంకర్, విద్యాసాగర్ రావు వంటి వారు ఉండాలి. హాల్ ఆఫ్ షేమ్‌లో కె.కేశవరావు, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాసరెడ్డి వంటి వారుండాలి. పార్టీలలోకి అనేకులు వస్తుంటారు, పోతుంటారు. అది ఇప్పుడు ఒక విశేషం కానే కాదు. కనుక వారి గురించి ప్రత్యేకంగా వ్యాఖ్యానించాల్సిందేమీ లేదు.కానీ, కొందరు వ్యక్తులు తమ దశాబ్దాల ప్రజా జీవితంలో, రాజకీయాలకు మించిన వ్యక్తిగత గౌరవాన్ని, విశ్వాసాన్ని సంపాదించుకుంటారు. ఇతర పార్టీలు మారినప్పుడు ఒక్క మాటతో తీసివేసే ప్రజలు, వీరి విషయంలో అట్లా చేయలేరు. ఇది వర్తమానం. భవిష్యత్తుకు సంబంధించి వీరి నైతిక వారసత్వం ఏ విధంగా మిగులుతుంది? చరిత్ర వారిపై ఏ తీర్పు చెప్పి ఏ విధంగా గుర్తుంచుకుంటుంది? చరిత్ర ఎప్పుడూ కర్కశమైనది. అది వారిని చిత్రపటాలుగా మార్చి హాల్ ఆఫ్ షేమ్‌లో వేలాడదీస్తుంది.సీనియర్లు అయినా, దశాబ్దాల ఇతరుల కన్నా భిన్నంగా గౌరవపాత్రులైనా, వారికి కూడా ఒక నిజ జీవితం, కోరికలు, సంతానం భవిష్యత్తు పట్ల ప్రీతి ఉంటాయన్నది నిజం. అట్లా ఉండకూడదనటానికి వారు సర్వ సంగపరిత్యాగులేమీ కారు. అంతవరకు సరే. కానీ అదే సమయంలో, ఇతరుల కంటే వీరొక ప్రతిష్ట కూడా సంపాదించుకున్నారు. ఆ అనేకం అనుభవించారు కూడా. అటువంటప్పుడు తమ కోసం, తమ సంతానం కోసం అవసరమనుకున్నవి చేస్తూనే కొంత నైతికత, విలువలు అనేవి కూడా పాటించాలి. కానప్పుడు తమ ఇంతకాలపు ప్రతిష్టకు మిగిలే అర్థం, విలువ ఏమిటి?తెలంగాణ ఎ సాధారణ స్థాయి నాయకులు, సాధారణమైన ధోరణులతో ఉండేవారు పార్టీలు మారటం ఆ స్థాయికి, ధోరణికి అనుగుణంగా జరిగేది. వారికి రావటం నుంచి మొదలుకొని రాజకీయాల్లో జీవించినంతకాలం అదొక వ్యాపారం మాత్రమే. అధికార వ్యాపారం, ధన వ్యాపారం. వారెవరో, ఇవాళ ఎక్కడ ఉంటున్నారో, రేపు ఎటు పోతున్నారో, ఏం చెప్పి ఆ పని చేస్తున్నారో ఎవరికీ గుర్తు కూడా ఉండదు. అటువంటివారికి కనీసం హాల్ ఆఫ్ షేమ్‌లో చేరే అర్హత అయినా ఉండదు. కొందరు అట్లా కాదు. వారు మొదటి నుంచి బాగానే ఉంటారు. జీవిత చరమాంకంలో అకస్మాత్తుగా, హాల్ ఆఫ్ షేమ్‌కు అర్హత సంపాదించుకుంటారు. అటువంటివారి గురించి మాత్రం తదనంతర తారలు చరిత్రలోని పతన వ్యక్తిత్వాలుగా రేఖామాత్రంగానైనా తెలుసుకోవాలి. అది, చరిత్ర నుంచి గుణపాఠాలు నేర్చుకోవడానికి అవసరం. అందుకే ఇక్కడ రాయటం.బీఆర్ఎస్ అనేది ఒక పార్టీ. కేసీఆర్ అనే వ్యక్తి దాని నాయకుడు. పదేండ్ల పాటు కొన్ని విధానాల ప్రకారం ఆయన పరిపాలించారు. విధానాలలో మంచిచెడులు ఉండవచ్చు. పరిపాలనలో తప్పొప్పులు ఉండవచ్చు. వ్యక్తిగతంగా నాయకత్వపు తీరులోనూ బాగున్నవి, లేనివి రెండూ ఉండవచ్చు. వీటన్నింటిని కలిపినది ఒక స్థితి. మొత్తం వీటన్నింటిపై చూసినప్పుడు ప్రజల్లో కొన్నింటి గురించి ప్రశంసలు, కొన్నింటిపై విమర్శలు వచ్చాయి. ఉద్యమకాలంలో 2014 వరకు ఒక విధంగా అయితే, ఆ తర్వాత రాజకీయ నాయకుడు కావటంతో పాటు పాలకుడు కూడా గనుక మరొక విధంగా.ప్రజల దృష్టి నుంచి గల పరిస్థితి. ఇది గాక ఉద్యమకారులు, మేధావులు, మీడియా అన్నది రెండవ స్థితి. ప్రతిపక్షాలన్నది మూడవ స్థితి. స్వయంగా అధికార పక్షమైన బీఆర్ఎస్‌కు చెందినవారిది నాలుగవ స్థితి. ఇందులో మొదటి మూడింటి గురించిన చర్చ ఇక్కడ అవసరం లేదు. హాల్ ఆఫ్ ఫేమ్, హాల్ ఆఫ్ షేమ్ ప్రస్తావనలు నాలుగవ సందర్భానికి సంబంధించినవి గనుక పరిమితమవుదాం.పై ముగ్గురు బీఆర్ఎస్ నాయకులు పార్టీలో, ప్రభుత్వంలో ఉన్నంతకాలం ఏం జరిగిందనేది ఒక విషయం. పార్టీ నుంచి వెళ్లిపోయింది ఏ దశలో, ఏ కారణాలు చెప్పి అనేది రెండవ విషయం. పార్టీలో, పదవులలో కొనసాగుతున్నప్పటికీ, వారికి పైన ఉండాలని కూడా నాయకత్వం కన్నా భిన్నాభిప్రాయాలు ఉండవచ్చు. అందులో ఆక్షేపించవలసింది గాని, అప్రజాస్వామికం గాని ఏమీ లేదు. ఒక పరిమితికి మించితే తప్ప పార్టీ క్రమశిక్షణకు విరుద్ధమైనది కూడా ఏమీ ఉండదు. ఈ ముగ్గురి విషయంలో ఏం జరిగింది? అట్లా భిన్నాభిప్రాయాలు ఉండేవా? ఎంత జాగ్రత్తగా గుర్తు చేసుకున్నా అటువంటివేమీ కనిపించవు. కనీసం పార్టీతో, నాయకత్వంతో సంబంధాలు తెంచుకోవలసిన స్థాయి. పైగా ముగ్గురికి ముగ్గురూ నాయకత్వాన్ని, ప్రభుత్వ పాలనను వేనోళ్ల పొగిడినవారే.పూర్తిగా చివరి దశ వరకు. అంతదాకా ఎన్నెన్నో పదవులు, గౌరవాలు పొందినవారే. సరే. ఈ మాటలు అందరూ అంటున్నవే. కొత్త లేదు. కానీ వారికి అటువంటి విమర్శలు ఏమైనా ఉంటే, పార్టీలో ఉన్నప్పుడు సాహసించలేనట్లయితే, కనీసం బయటికి వచ్చిన తర్వాతనైనా ప్రజలకు తెలియజెప్పాలి కదా. శ్రీనివాసరెడ్డి అంటే మొన్నమొన్న బయటకు వచ్చారు. తక్కిన ఇద్దరికి కొన్ని నెలలైంది కదా. అంతకన్న విశేషమేమంటే వారు ప్రభుత్వాన్ని, నాయకత్వాన్ని బయటికి వచ్చి కూడా కొద్దిరోజుల్లో మెచ్చుకున్నట్టు ఉన్నా రు. అది మొహమాటానికా? కానీ పార్టీలోంచి బయటకు రావడాన్ని, అది కూడా అంత అకస్మాత్తుగా, అందులోనూ పార్టీ ఎన్నికలలో ఓడినప్పుడు జరగడాన్ని ప్రజలు ఏ విధంగా అర్థం చేసుకోవాలి? బీఆర్ఎస్ గురించి, కేసీఆర్ గురించి కొత్తగా అనుకోవలసిందేమీ లేదు. పైగా తాము కొత్తగా ఏమీ చెప్పనప్పుడు. కానీ తమను ఏ విధంగా అర్థం చేసుకోవాలి? తమ చర్యను ఏమని ఆమోదించాలి?సీనియర్లు అయినా, దశాబ్దాల ఇతరుల కన్నా భిన్నంగా గౌరవపాత్రులైనా, వారికి కూడా ఒక నిజ జీవితం, కోరికలు, సంతానం భవిష్యత్తు పట్ల ప్రీతి ఉంటాయన్నది నిజం. అట్లా ఉండకూడదనటానికి వారు సర్వ సంగపరిత్యాగులేమీ కారు. అంతవరకు సరే. కానీ అదే సమయంలో, ఇతరుల కంటే వీరొక ప్రతిష్ట కూడా సంపాదించుకున్నారు. ఆ అనేకం అనుభవించారు కూడా. అటువంటప్పుడు తమ కోసం, తమ సంతానం కోసం అవసరమనుకున్నవి చేస్తూనే కొంత నైతికత, విలువలు అనేవి కూడా పాటించాలి. కానప్పుడు తమ ఇంతకాలపు ప్రతిష్టకు మిగిలే అర్థం, విలువ ఏమిటి?ఈ చర్చ వచ్చినప్పుడే ఆ ముగ్గురు ఆ పని ఎటువంటి దశలో చేశారు, ఏమి చెప్తూ చేశారనే ప్రశ్నలు వస్తాయి. ఇవి రెండూ తెలంగాణ అంతా చూసినవే గనుక ఇప్పుడు మళ్లీ చెప్పుకోనక్కర్లేదు. అయితే ఈ దశలో ప్రాథమికమైన విషయాలు కొన్ని ముందుకు వస్తాయి. తెలంగాణకు మొత్తం దేశంలోని ఉద్యమ భూముల్లో ఒకటిగా పేరున్నది. దేశంలోనే కాదు, అంతర్జాతీయంగా కూడా. ఎందరెందరో తమ పోరాట వారసత్వాలను, స్ఫూర్తిలను చరిత్రలో నమోదు చేసుకొని, తర్వాతి తరాలకు మిగిల్చిపోయారు. ఇటీవలి దశాబ్దాల కాలానికి వస్తే, ఆ పోరాటలన్నవి స్వాతంత్ర్యానంతర ఆధునిక ప్రజాస్వా మ్య దశలో ఉద్యమాలుగా రూపాంతరం చెందా యి. వివిధ ప్రాంతాలు, వర్గాల రాజ్యాంగ హక్కులు, ఇతర హక్కుల ఉద్యమాలుగా.తెలంగాణ అటువంటి ఉద్యమమే ఒకటి మహత్తరమైన రీతిలో సాగించి విజయం సాధించింది. ఆ ఉద్యమం, ఆ విజయం, అందులో పాల్గొన్న వ్యక్తులు తదనంతర తరాలకు ఒక గొప్ప చరిత్రను, స్ఫూర్తిని, విలువలను, నైతికతలను మిగిల్చారు. భారతదేశ స్వాతంత్ర్యోద్యమం గురించి కూడా మనం ఈ విధంగానే మాట్లాడుకుంటాం. ఆ స్థాయితో మనను పోల్చుకోవడం కాదు గాని, రెండిటి మధ్య సామ్యాలు చెప్పుకోవటం వరకు

# కౌలు రైతులకు కష్టాలు తప్పవా?

కాకినాడ : కౌలు రైతులకు ఈ ఏడాదీ కష్టాలు తప్పేలా కనిపించట్లేదు. నేటికీ సగం మందికి కూడా కౌలుదారు కార్డులు అందలేదు. ఫలితంగా వారు ప్రభుత్వం అందించే ప్రయోజనాలకు దూరమవుతున్నారు. ఈ ఖరీఫ్‌కూ పెట్టుబడికి డబ్బులు లేక బ్యాంకుల నుంచి రుణాల అందక నానా అగచాట్లు పడుతున్నారు. చేసేది లేక ప్రయివేటు వ్యాపారుల వద్దకు పెట్టుబడి కోసం అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.తూర్పుగోదావరి జిల్లాలో ఐదున్నర లక్షల మందికి పైగా ఉమ్మడి రైతులుండగా వీరిలో మూడున్నర లక్షల మందికి పైనే కౌలు రైతులు ఉన్నారు. సాధారణ రైతుల మాదిరిగానే రుణాలు, రాయితీలు, వడ్డీ మాఫీ పథకాలు, పంటల నష్టపరిహారం వంటి ప్రభుత్వ ప్రయోజనాలు వీరికి సక్రమంగా అందడం లేదు. ప్రతి ఏటా అప్పులు చేసి సాగు చేస్తున్నా పెట్టుబడి సొమ్ము కూడా రాని పరిస్థితులు నెలకొంటున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు, తెగులు వచ్చి పంటలకు నష్టం జరిగితే అనేకమంది అప్పుల ఊబిలోకి కూరుకుపోయి చివరకు ఆత్మహత్యలకు పాల్పడుతున్న సందర్భాలు అనేకం చోటు చేసుకుంటున్నాయి. ఇలా కౌలు రైతులు కష్టాల సుడిగుండంలో చిక్కుకుంటున్న పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సిసిఆర్ కార్డుల జారీలో జాప్యం చోటు చేసుకుంటుంది. అంతే కాకుండా పూర్తిస్థాయిలో రైతులకు కార్డులు అందడం లేదు.

జాప్యంతో ఇబ్బందులు

జిల్లాలో 70 శాతం పంటలను కౌలు రైతులే సాగు చేస్తున్నారు. ఖరీఫ్ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. సొంతభూమి ఉన్న రైతులు ప్రభుత్వం రాయితీ విత్తనాలకు తోడు ఇప్పటికే వారి ఖాతాలో జమ అయిన రైతు భరోసా సొమ్ముతో సాగుకు సిద్ధమవుతున్నారు. కానీ జిల్లాలో ఉన్న కౌలు రైతుల పరిస్థితి మరింత దుర్భరంగా మారింది. వారిని గుర్తించడంలో తీవ్ర ఆలస్యం చోటుచేసుకుంటుంది. ప్రభుత్వం ఏటా వారికి అందించే సిసిఆర్‌సి(క్రాప్ కల్టివేటర్ రైట్స్ కార్డు)పత్రాలు ఇప్పటికీ వారికి అందలేదు. ఉత్పత్తి వాటి జారీ పనిలో ఉంది. గతంలో ఈ కౌలు పత్రాలు కలిగి ఉన్న రైతులు కూడా మళ్లీ రెన్యువల్ చేయించుకుంటేనే కార్డు మనుగడలోకి వస్తుంది. సిసిఆర్‌సి కార్డు గడువు 11 నెలల్లో ముగుస్తుంది. మళ్లీ భూ యజమాని అనుమతితో కార్డును రెన్యూవల్ చేయించుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ మే నెలాఖరుకు ముగించి ఖరీఫ్ ప్రారంభమయ్యే జూన్ మొదటి వారంలోపే కార్డులను రైతులకు అందించాల్సి ఉంది. ప్రస్తుతం ఈ ప్రక్రియ నత్తనడకన నడుస్తుంది. ఆగస్టు, సెప్టెంబర్ వరకూ కార్డులు అందే పరిస్థితి కనిపించడం లేదు. వ్యవసాయశాఖ మార్గదర్శకాల ప్రకారం సంబంధిత పత్రాలన్నీ రైతులు సమర్పిస్తే విఆర్ఒల ఆమోదంతో ఈ కార్డులను రైతులకు అందజేస్తారు. ఈ ప్రక్రియ అంతా జరిగి రైతులకు కార్డులు అందేసరికి ఆగస్టు ముగిసిపోయే అవకాశం ఉందని కౌలు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సాగుకు అవసరమైన రాయితీ విత్తనాలతో పాటు అర్హత కలిగిన వారి రైతుభరోసా సాయానికి కూడా తీవ్ర జాప్యం



జరుగుతుందని చెబుతున్నారు. సిసిఆర్‌సి కార్డులు సకాలంలో అందక కౌలు రైతులు గగ్గోలు పెడుతున్నారు.

నత్తనడకన జారీ ప్రక్రియ

మూడు జిల్లాల్లో మూడున్నర లక్షల మంది కౌలు రైతులు ఉంటారని అంచనా. అయితే ప్రభుత్వం అతి తక్కువగానే లక్ష్యాన్ని నిర్ధేశించి అందజేస్తుంది. కాకినాడ జిల్లాలో 57 వేల కార్డులను అందించాలని లక్ష్యంగా చేసుకున్నారు. వీరిలో సుమారు 46 వేల మందికి రూ.190 కోట్ల పంట రుణాలు అందించారు. ఇప్పటి వరకు కేవలం 450 మందికి మాత్రమే కార్డులు ఉన్నాయి. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 77 వేలు కార్డులు ఎంచుకున్నప్పటికీ ఇప్పటి వరకు ఒక్క కార్డు కూడా జారీ చేయలేదు. అలాగే తూర్పు గోదావరి జిల్లాలో 1.09 లక్షలు కార్డులు ఇవ్వడానికి తీసుకోగా ఇప్పటి వరకు కేవలం 1300 మాత్రమే కార్డులు ఇచ్చారు. కంపెనీ రెవిన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో భూ యజమానులకు సిసిఆర్ కార్డులపై అవగాహన కల్పించాలి. కార్డుని కౌలుదారుకి ఇచ్చినంత మాత్రాన భూమిపై యజమాని హక్కులకు వచ్చిన ముప్పేమి లేదని వివరించాలి. అదేవిధంగా కౌలు రైతులకు సైతం కార్డు వల్ల ఉపయోగాలను చెప్పి చైతన్యపరచాల్సిన అవసరం ఉంది. కానీ ఇవేమీ అమలు జరగడం లేదు.

ప్రయోజనాలు కోల్పోతున్న కౌలు రైతులు

క్షేత్రస్థాయిలో భూ యజమాని ఒప్పంద పత్రం తప్పనిసరి అంటున్న కారణంగా లక్ష్యం నెరవేరడం లేదు. ప్రభుత్వం కౌలు రైతులకు కచ్చితంగా న్యాయం చేయాలనుకుంటే భూ యజమాని ఒప్పంద పత్రం తీసుకునే బాధ్యతను రాష్ట్రప్రభుత్వమే తీసుకోవాలి. ఈ విధంగా కార్డులు ఇవ్వడం వలన పంట మీద వచ్చే రాయితీలను కౌలు రైతులకు చేరతాయి. కానీ అన్ని రాయితీల్లోనూ కేవలం 10 శాతం కౌలు రైతులకు దక్కడం లేదు. ప్రభుత్వం ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి శాస్త్రీయమైన ఆధారాలతో వాస్తవ సాగుదారులకు కేటాయించిన రాయితీలు పూర్తిగా చేరితేనే ప్రభుత్వం లక్ష్యం నెరవేరుతుంది.

# వ్యవసాయ అనుబంధ రంగాలు బలపడాలి

న్యూఢిల్లీ, వ్యవసాయరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారేలా ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన అసవరం ఉందని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పుడు పండుతున్న పంటలకు కూడా సరైన ప్రాసెసింగ్ యూనిట్లు లేవని అంటున్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని అంటున్నారు. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణమిదేనని అన్నారు. కూలీ కోసం పట్టణాలకు తరలి వెళుతున్న వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలని అన్నారు. అలా చేయడం వల్ల ఆధునిక వ్యవసాయరంగం మారగలదని అన్నారు. తెలంగాణలో ఇలాంటి యూనిట్లు పెట్టేవారిని ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఇంకా అవి అమల్లోకి రాలేదు. బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమీ సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీనికి తాజా ఉదాహరణ కంది, మిర్చి పంటలే. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందిం చాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. వంటనూనెల మిల్లలును దేశీయంగా రూపొదించి, మన నూనెలను మనమే వాడగలిగేలా చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. అప్పుడు మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం వస్తుందని అన్నారు. దేశీయంగా ఉపాధి అవకాశాలు పెంచుకుంటూ.. ఉత్పత్తి రంగాలకు ఊతమిచ్చేలా సాగాల్సి ఉంది. అందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పెంచుకోవాల్సి ఉంది.

# వర్షాభావ పరిస్థితులపై అధ్యయనం చేయాలి...



న్యూఢిల్లీ,వర్షాభావ పరిస్థితులు పదేళ్లకోసారి తప్పవని నిపుణులు అంటున్నారు. నైరుతి ప్రవేశించినా నేటికీ వర్షం జాడలేదు. అడపాదడపా అక్కడక్కడా పడుతున్న వర్షం లెక్కల్లోకి రాదు. వర్షాలు ముఖం చాటేస్తే జలాశయాలు వట్టిపోతాయి. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం కలసివచ్చినా ధరలు రాక నష్టపోతున్నారు. వర్షాలు పడని సంవత్సరంలో పంటలు ఎండిపోయి నష్ట పోతున్నారు. కాలం అయినా గాని, కరువు అయినా గాని రైతుకు మిగిలేది అప్పులే. నిపుణుల సలహాతో వ్యవసాయరంగాన్ని పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చేయగలిగితే దేశం ఆర్థికంగా బలోపేతం కాగలదు. గతంలో లాగా వాగులు వంకలు పొంగే పరిస్థితి లేదు. వర్షాల తీరు ఇలాగే ఉంటే నీటి కష్టాలు తప్పేలా లేవు. ఇలాంటి సందర్భాల్లోనే ప్రత్యామ్నాయాలు ఆలోచన చేయాలి. పాలకులకు దూరదృష్టి అవసరం. నదీజలాలలను ఏటా వృధాగా సముద్రంలోకి వదలాల్సిన దుస్థితి నుంచి బయటపడాలి. వాటిని సద్వినియోగం చేసుకునే ప్రయత్నం చేయాలి. నదీ జలాలను దేశం మొత్తానికి అందేలా...ప్రణాళికలు రూపొందించాలి. నదుల అనుసంధానంపై చర్చించాలి. దీనిపై సమగ్ర నివేదికలు రూపొందించాలి. నిపుణలను నియమించి గంగా,యమున,బ్రహ్మపుత్ర నదులను అనుసంధా నించే ప్రక్రియ చేపట్టాలి. ఈ దశలో నీటి సంరక్షణతో పాటు, రైతు సంక్షేమానికి చర్యలు తీసుకునే ప్రణాళికలు ముందుకు సాగాలి. మోడీ తొలినాళ్లలో నదుల అనుసంధానం గురించి మాట్లాడారు. కానీ ఇప్పుడా మాట ఎత్తడం లేదు. ఇకపోతే వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవాలి. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్ధతలను అవలంబించాలి. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్న సమయంలో వాటిని జలాశయాల్లోకి మళ్లించేలా ప్రణాళికలు చేసుకోవాలి. ఉన్నకొద్దిపాటు ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరుతోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయాల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. గతంలో వరదలకు ఉత్తరాది, దక్షిణాది అన్న తేడా లేకుండా అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. ఈ దుస్థితి పోవాలంటే నీటి యాజమాన్యం అవసరం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందించాల్సి ఉంది. అలాగే వ్యవసాయం పై కూడా జీతాయ విధానంతో ముందుకు సాగాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా, దిగుబడులు పెంచుకునేలా రైతులను ప్రోత్సహిచేలా చూసుకోవాలి. వివిధ రాష్ట్రాల్లో చెరువులను కబ్జాకోరులు మింగిన పాపానికి ఏటా కురుస్తున్న వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగిపోతున్నాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించుకోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. వర్షపునీటిని ఒడిసి పట్టుకుని ముందుకు సాగేలా ప్రణాళికలు చేసుకోవాలి. ఇది రాష్ట్రానికి, దేశానికి కూడా వర్తించేలా ఉండాలి. దేశ జనాభా పెరుగుతున్న క్రమంలో మన వ్యవసాయాన్ని బలోపేతం చేసుకునే దిశగా ఆలోచనలు చేయాలి. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి విదేశాలకు ఎగుమతి చేసే విధంగా సన్నద్ధం కావాలి. ఆర్థికమాంద్యం ముంచుకొస్తున్న వేళ కేంద్రం ఇప్పటి నుంచే చర్యలు తీసుకుంటే ఓ పదేళ్లకు కాని ఆచారణలోకి రాదు. వ్యవసాయరంగం పురోగమిస్తే, ధాన్యం దిగుబడులు తగ్గితే తప్ప భారత ఆర్థికరంగం పురోగ మించదు. ఇప్పటికే వరిధాన్యం ఇబ్బడి ముబ్బడిగా పండించడం వల్ల గోదాముల్లో మగ్గి పోతోంది. వాటిని వాడుకునే విధంగా కార్యక్రమాలు అమలు చేసుకోవాలి. అదేపని గా వరి పండించకుండా ఇతర పంటలపైనా ప్రోత్సాహం కల్పించాలి. వంటనూనెల కోసం విదేశాలపై ఆధారపడకుండా దేశీయంగా నూనెగింజల ఉత్పత్తులను పెంచుకోవాల్సి ఉంది. ప్రధానంగా అనేకరకాల పప్పు ధాన్యాలు, వంట నూనెల దిగుమతులను పూర్తిగా నిషేధించుకుని, దేశీయంగా పండించుకునేలా వ్యవసాయాన్ని ప్రోత్సహిం చాలి. కనీసం ఓ పదేళ్ల పాటు వ్యవసాయరంగ ఉత్పత్తులపై దృష్టి సారిస్తే భారతదేశం ఆర్థకంగా మళ్లీ పుంజుకోగలదు. ఆధునిక వ్యవసాయం దిశగా పురోగమించాలి. రోజురోజుకూ నిరుద్యోగం పెరిగడంతో.. ప్రజలు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. వారిని వ్యవసాయం వైపు మళ్లించేలా పథకాలు చేపట్టాలి. తక్షణ ఉపాధికి ఇదొక్కటే ప్రత్యామ్నాయం కాగలదు. దీంతో ఆహార ఉత్పత్తులు కూడా పెరగ గలవు. కరువులు వచ్చినా, అధికంగా వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారు తున్నారు. చిన్నాచితక వ్యాపారాలతో తోపుడు బళు నడుపుతున్నారు. వ్యవసాయ భూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చ లేక,అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇప్పుడు అనేకమంది మళ్లీ వ్యవసాయం వైపు మళ్లుతున్నారు. వారి శక్తి సామర్థ్యాలను ఉపయోగించుకునేలా చేయాలి. ఈ క్రమంలో విదేశాలకు భారీగా ఎగుమతి చేసేలా పంటలు పండించగలగాలి. దీంతో మనకు విదేశీమారకం కూడా ఆదా కాగలదు. అలా పంటలు పండించే సత్తా మన రైతాంగానికి ఉందని గుర్తుంచుకోవాలి. మన రైతులనే ప్రోత్సహించి మన పంటలనే కాపాడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణ మాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరిం చడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. గిట్టుబాటు ధరలు లేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకు సరిపోతుంది.

## కృష్ణగిరి ఎంపి గోపీనాథ్ ప్రత్యేకం

న్యూఢిల్లీ,తమిళనాడులోని కృష్ణగిరికి చెందిన లోక్ సభ ఎంపీ గోపినాథ్ పార్లమెంటులో తెలుగులో ప్రమాణస్వీకారం చేశారు. లోక్ సభలో ఎంపీల ప్రమాణ స్వీకారం రెండో రోజూ కొనసాగుతోంది. ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ ఎంపీలతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్నారు. అనేక మంది ఎంపీలు తమ మాతృ భాషలో ప్రమాణం చేశారు. తమిళనాడు, పుదుచ్చేరి కి చెందిన 40 మంది ఎంపీలు లోక్ సభ రెండో మధ్యాహ్నం 2.15 గంటలకు ఒక్కొక్కరుగా ప్రమాణస్వీకారం చేశారు. కాగా కృష్ణగిరి ఎంపీ తెలుగులో ప్రమాణస్వీకారం చేశారు. తమిళనాడులోని కృష్ణగిరి ఆంధ్రప్రదేశ్ ను ఆనుకుని ఉంటుంది. ఇక్కడ తమిళులు ఎక్కువే అయినప్పటికీ, తర్వాతి స్థానాలలో తెలుగు, కన్నడ వారు అధికంగా నివసిస్తుంటారు. తమిళనాడు నుంచి బెంగళూరుకు వెళ్లే దారి మధ్యలో ఉంటుంది ఈ కృష్ణగిరి.ఈ సందర్భంగా పలు ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. తమిళనాడు నుంచి ఎంపీగా గెలుపొందిన కె.గోపీనాథ్ తెలుగులో ప్రమాణస్వీకారం చేసి అందరి దృష్టిని ఆకర్షించారు.

# గురుతర బాధ్యత

న్యూఢిల్లీ,చాలాకాలం తరవాత పార్లమెంటులో అధికార, విపక్షం గట్టిగా ఉన్నాయి. దాదాపుగా ఇరు పక్షాల బలాబలాలు ఇంచుమించు సమానంగా ఉన్నాయనే చెప్పాలి. ఈ క్రమంలో విపక్షాలు బలంగా ప్రభుత్వాన్ని నిలదీసే అవకాశం ఉంది. లోక్‌సభలో చర్చలకు ప్రభుత్వం అవకాశం ఇవ్వడమే గాకుండా, బాధ్యతాయుంగా సమాధానం ఇవ్వగలగాలి. ఈ క్రమంలో లోక్‌సభలో విపక్ష నేతగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నియమితులయ్యారు. ఆయనపై ఇప్పుడు గురుతర బాధ్యత ఉంది. ప్రభుత్వం సక్రమ మార్గంలో నడిచేలా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ సమర్థంగా పనిచేయాలి. ప్రభుత్వం చేసే తప్పుడు పనులను ఎత్తి చూపాలి. దశాబ్ద కాలం తర్వాత మళ్లీ లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీకి ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కింది. మోదీని దీటుగా ఎదుర్కొనే సమర్థనేత రాహుల్ ఒక్కడేననే అభిప్రాయంతో ఈ నెల 9న జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) సమావేశం కూడా విపక్ష నేత విషయంలో ఏకగ్రీవంగా తీర్మానించింది. కాంగ్రెస్ అగ్రనేతల ఒత్తిడితో ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉండేందుకు రాహుల్ తన ఆమోదాన్ని ప్రకటించారు. ఆ వెంటనే కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ(సీపీపీ) చైర్‌పర్సన్ సోనియాగాంధీ ప్రొటెం స్పీకర్ భర్తృహరికి రాహుల్‌ను తమ పార్టీ తరఫున ప్రధాన ప్రతిపక్ష నేతగా పేర్కొంటూ లేఖ రాశారు. గడిచిన పదేళ్లుగా లోక్‌సభలో విపక్ష నేత హోదా ఖాళీగా ఉంది. ఏదైనా పార్టీ లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష హోదాను పొందాలంటే.. మొత్తం సీట్లలో 10 శాతం స్థానాల్లో గెలిచి ఉండాలి. ప్రస్తుతం లోక్‌సభలో 543 సీట్లున్నాయి. అంటే.. ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కాలంటే 54 సీట్లు తప్పనిసరి. 2014 సార్వత్రిక ఎన్నికల్లో మోదీ ప్రభంజనంతో.. కాంగ్రెస్ 44 సీట్లతో సరిపెట్టుకుంది. 2019లో కూడా కాంగ్రెస్ పార్టీ 52 స్థానాలను దక్కించుకోగా.. ప్రధాన ప్రతిపక్ష హోదాకు రెండు సీట్లు తక్కువ య్యాయి. ఈ సారి 99 మంది ఎంపీలుండడంతో.. కాంగ్రెస్ ప్రతిపక్ష హోదాను దక్కించుకుంది. లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేతకు ప్రత్యేక సభాహక్కులుంటాయి. లోక్‌సభలో సభ్యులకు సీట్లు, గదుల కేటాయింపులు, అధికారిక పత్రాల సరఫరా, పార్లమెంటరీ కమిటీల నియామకం, సభ రోజువారీ కార్యకలాపాల్లో కీలక పాత్ర పోషిస్తారు. సీబీఐ చీఫ్, చీఫ్ విజిలెన్స్ కమిషనర్, కేంద్ర సమాచార హక్కు కమిషనర్, ఎన్నికల ప్రధాన కమిషనర్, ఇతర కమిషనర్ల నియామకానికి సంబంధించిన ప్యానెళ్లలోనూ ప్రధాన ప్రతిపక్ష నేత సభ్యుడిగా ఉంటారు. వీటితోపాటు.. లోక్‌సభలో ప్రజల గళాన్ని వినిపించే అవకాశం విపక్ష నేతకు ఎక్కువగా ఉంటుంది. అదే సమయంలో సభలో అనేక అంశాలను చర్చించేందుకు ఎజెండాను సెట్ చేసే అవకావం కూడా వస్తుంది. అనేక అంవాలపై చర్చను ఇప్పుడు రాహుల్ చేపట్టాల్సి ఉంటుంది. అలాగే ప్రభుత్వం కూడా ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్మడం మానుకోవాలి. సంస్థలను బలోపేతం చేస్తూ..నిరుద్యోగ సమస్యలను పరిష్కరించగలగాలి. ఉచిత పథకాల పేరుతో వేలకోట్ల వృధాను అడ్డుకోవాలి. ఉచిత పథకాలపై దేశవ్యాప్త చర్చసాగాలి. అలాగే ఉచితాలతో మన ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులను కట్టడి చేయాలి. విద్వేషాగ్నులు పెచ్చరిల్లేలా విదేశీ గడ్డపై నుంచి వస్తున్న సవాళ్లను ఎదుర్కొనే క్రమంలో ప్రజలు, ప్రతిపక్షాలు కూడా ప్రభుత్వానికి అండగా నిలవాలి. విపక్షాలు ఇక కాశ్మీర్‌పై విమర్శలు కట్టిపెట్టాలి. కలసికట్టుగా ముందుకు సాగాలి. ఆనాటి పాలకుల దూరదృష్టి లోపం కారణంగా మనకు వారసత్వంగా వచ్చిన సకల అవలక్షణాలు ప్రజలను ఇంకా దరిద్రంలోనే ముంచెత్తుతున్న వేళ పాలకులు గతాన్ని నెమరేసుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. ఇంతకాలం ఎక్కడ లోపం ఉందో గుర్తించి అవలోకనం చేసుకోవాలి. జోడో యాత్రల సందర్భంగా రాహుల్ అనేక వర్గాలను కలిశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ కూడా నిరుద్యోగిత, ధరల పెరుగుదల, మహిళా సమానత్వం, సామాజిక న్యాయంపై హామీలు ఇచ్చింది. ఈ అంశాలపై పార్లమెంట్‌లో గళమెత్తాల్సిన అవరముంది. అది ప్రతిపక్షనేతగా రాహుల్ తన సామర్థ్యాన్ని ప్రదర్శించాలి.

## డెంగ్యూపై అప్రమత్తంగా ఉండాలి

శ్రీకాకుళం,గ్రామాలలో డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు సూచించారు. దీనికి సంబంధించిన వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ముఖ్యంగా గిరిజన గ్రామాల ప్రజలు దోమల వ్యాప్తి లేకుండా చూసుకోవాలన్నారు. ప్రస్తుత సీజన్‌లో వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందున బోర్లు, తాగునీటి బావులు, డ్రైనేజీలు వద్ద పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. దోమల నివారణకు మలాథిన్ ద్రావణం పిచికారి చేయాలని సూచించారు.

## ఎగుమతుల్లో అగ్రస్థానం..

విశాఖ: మన విశాఖ పోర్ట్ అన్ని రంగాల్లో తన ప్రతిభను ప్రదర్శిస్తోంది. ఇటీవలనే ప్రపంచ బ్యాంక్ నిర్వహించిన పోర్టు పని తీరు సూచికలో విశాఖ పోర్టు 20వ స్థానంలో నిలిచింది. అదే విధంగా కంటైనర్ పోర్టు పని తీరు సూచీలో 19వ స్థానంలో నిలిచి మరో రెండు రికార్డుల్ని నెలకొల్పింది. కంటైనర్ పోర్టు పని తీరు సూచీలో తనకున్న విశేష అవకాశాల్ని అందిపుచ్చుకుని 2022లో ఉన్న 122వ స్థానం నుంచి ఏకంగా 103 స్థానాలు ఎగబాకి 19వ స్థానానికి చేరుకుంది.విశాఖపోర్టుకు అరుదైన ఘనత.. వాటి ఎగుమతుల్లో అగ్రస్థానం..మన విశాఖ పోర్ట్ అన్ని రంగాల్లో తన ప్రతిభను ప్రదర్శిస్తోంది. ఇటీవలనే ప్రపంచ బ్యాంక్ నిర్వహించిన పోర్టు పని తీరు సూచికలో విశాఖ పోర్టు 20వ స్థానంలో నిలిచింది. అదే విధంగా కంటైనర్ పోర్టు పని తీరు సూచీలో 19వ స్థానంలో నిలిచి మరో రెండు రికార్డుల్ని నెలకొల్పింది. కంటైనర్ పోర్టు పని తీరు సూచీలో తనకున్న విశేష అవకాశాల్ని అందిపుచ్చుకుని 2022లో ఉన్న 122వ స్థానం నుంచి ఏకంగా 103 స్థానాలు ఎగబాకి 19వ స్థానానికి చేరుకున్న మన విశాఖ పోర్ట్ తాజాగా మరో ఘనతను సాధించింది. 2023%-%24వ ఆర్థిక సంవత్సరంలో సరుకు రవాణాలో కూడా మెరుగైన పనితీరును కనబరిచి దేశంలోని మేజర్ పోర్టులలో 4వ స్థానంలో నిలిచింది మన విశాఖ పోర్ట్. 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి రెండు నెలల్లోనే సరుకు రవాణాలో 13.5 శాతం వృద్ధిని కనబరిచింది. ఈ ఘనత పట్ల కేంద్ర పోర్టులు, నౌక, జలరవాణా శాఖ సంతృప్తి వ్యక్తం చేసింది.

సముద్ర ఉత్పత్తుల రవాణాలో అగ్రగామి..

2023-24 వఆర్థిక సంవత్సరంలో రూ. 17,983.99 కోట్ల రూపాయల విలువ చేసే 3,14,199 టన్నుల సముద్ర ఉత్పత్తులను రవాణా చేసి దేశంలో నెంబర్ వన్ స్థానాన్ని దక్కించుకుంది విశాఖ పోర్టు. రెండో స్థానంలో రూ. 6,395.70 కోట్ల విలువైన 2,40,253 టన్నుల సముద్ర ఉత్పత్తులను రవాణా చేసి జవహర్‌లాల్ నెహ్రూ పోర్టు అథారిటీ కొనసాగుతూ ఉండగా రూ. 6,120 కోట్ల విలువైన 1,81,400 టన్నుల సముద్ర ఉత్పత్తులను రవాణా చేసి కొచ్చిన్ పోర్టు మూడో స్థానంలో ముందుకు వెళ్లింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మొత్తం దేశం లో రూ. 60,523.89 కోట్ల విలువైన 17,81,602 టన్నుల సముద్ర ఉత్పత్తులను ఎగుమతి చేసి సరికొత్త రికార్డు సృష్టించగా, ప్రధాన ఎగుమతి గమ్యస్థానాల్లో, విదేశీ డిమాండ్‌లో సవాళ్లు ఎదురైనా అధిగమించి భారత్ సరికొత్త రికార్డులను నెలకొల్పింది. 132 దేశాలకు సముద్ర ఉత్పత్తులను ఎగుమతి చేసి తన ప్రతిష్టను పెంచుకుంది ఇండియా.

ఎగుమతులలో రొయ్యలదే ప్రధాన పాత్ర..


సరకు రవాణాలో విశాఖ పోర్టు నంబర్ 1 గా నిలవడం వెనుక ఆంధ్రప్రదేశ్‌లో దినదినాభివృద్ధి చెందుతున్న ఆక్వాకల్చర్ పరిశ్రమ కృషి ప్రధాన పాత్ర పోషించింది. వనామి రకం రొయ్యలు అధిక ఉత్పత్తి, ఒడిశా సముద్ర ఉత్పత్తులను విశాఖ పోర్టు నుంచి ఎగుమతి చేయడం వంటి అంశాలు విశాఖ పోర్టును ప్రగతిపథంలో నిలిపినట్టు పోర్ట్ అథారిటీ వర్గాలు స్పష్టం చేశాయి.

## టైం వచ్చింది..

హైదరాబాద్,ఏమీ లేని చోట ఆముదం చెట్టు మహా వృక్షంగా కనిపిస్తుందన్న సామెతకు తగ్గట్లు.. ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తూ అయితే ప్రగతిభవన్.. లేదంటే ఫామ్ హౌస్ కు మాత్రమే పరిమితమయ్యే గులాబీ బాస్ కేసీఆర్ ను పదేళ్ల పాటు చూసిన తర్వాత తెలంగాణ ప్రజలకు బోర్ కొట్టకుండా ఎందుకు ఉంటుంది? కష్టం వచ్చినా.. నష్టం కలిగినా.. పట్టని పాలకుడి పట్ల ప్రజలకు.. అందునా చైతన్యం నిండుగా ఉండే తెలంగాణ ప్రజలు తిరస్కరించటంలో పెద్ద ఆశ్చర్యం ఏమీ లేదు. కేసీఆర్ తప్పుల్ని బాగా స్టడీ చేసి.. ఆయనపై యుద్ధం చేసిన రేవంత్ రెడ్డి లాంటి వారికి ఏం చేయాలన్న దాని కంటే ఏం చేయకూడదన్న విషయంపై క్లారిటీ ఉంటుంది.ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ మొదటి రెండు నెలలు మెరుపులే తప్పించి మరకలు కనిపించవు. పాలనలో కాస్తంత కుదురుకుంటున్నారన్న వేళలోనే సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేయటం.. ఫోకస్ మొత్తం ఎన్నికల మీదనే ఉంచాల్సి వచ్చింది. ఎన్నికల తర్వాత బండి గాడిన పడలేదు. అదే సమయంలో ఏపీలో కొత్త ప్రభుత్వం కొలువు తీరటం.. ఎన్నికల ఫలితాలు సంచలనంగా మారటం తెలిసిందే.దీంతో.. ఇప్పుడు తెలుగు ప్రజల చూపు మొత్తం ఆంధ్రప్రదేశ్ మీదనే. గడిచిన ఐదేళ్లలో ఏపీలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయి? ఇప్పుడు చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక పరిస్థితుల్లో ఎలాంటి మార్పులు రానున్నాయి? అమరావతి సంగతేంటి? జగన్ అండ్ కో ఎలాంటి పరిణామాల్ని ఫేస్ చేయనున్నారు? లాంటి ఎన్నో ఆసక్తికర అంశాలు చర్చకు వస్తున్న పరిస్థితి. దీనికి తోడు పాలనలో మాంచి అనుభవం ఉన్న చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు పాలనారథం ఎంత వేగంగా పరుగులు తీస్తుందన్న విషయం.. ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయటానికి ముందే పరిస్థితుల్ని సెట్ చేసిన వైనం పలువురిని ఆకట్టుకున్న పరిస్థితి.అదే సమయంలో చంద్రబాబు స్పీడ్ ను.. రేవంత్ పాలన వేగంతో పోల్చి చూసే పరిస్థితి. నిజానికి చంద్రబాబు కు.. రేవంత్ కు పోలిక లేదన్నది నిజమే అయినప్పటికీ.. ఈ గురు శిష్యుల మధ్య పని తీరు పోలిక సామాన్య ప్రజలు చేస్తుంటారు. ఇలాంటప్పుడు రేవంత్ మీద ఒత్తిడి మరింత పెరుగుతోంది. ఎన్నో పరిమితుల మధ్య పని చేయాల్సిన రేవంత్ కు అడుగు తీసి అడుగు వేయటం.. అధికారుల ఎంపిక మొదలు టీంను సెట్ చేసుకునే విషయం వరకు ఆయనకున్న ఇబ్బందులు అన్ని ఇన్ని కావు. వీటిని ఒక కొలిక్కి తెచ్చి.. పాలనలో స్పీడ్ చూపించాల్సిన అవసరం ఉంది.ఇదంతా చెప్పినంత తేలిక కాదు. అందుకే.. పాలనకు సంబంధించి రేవంత్ ఇప్పుడు గేర్ మార్చాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే అమరావతి.. దాని చుట్టుపక్కల రియల్ ఎస్టేట్ జోరు పెరగమే కాదు.. అక్కడ ధరలు భారీగా పెరిగిపోతున్న పరిస్థితి. ఇలాంటి వేళ.. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ జోరుకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే ఆశించినంత మేర రియల్ రంగం లేదన్న మాట వినిపిస్తున్న వేళ.. సీఎం రేవంత్ ఆ అంశంపై మరింత ఫోకస్ పెంచాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే చంద్రబాబు జోరుకు తేలిపోతున్న వ్యాఖ్యలు రేవంత్ పైన వినిపిస్తున్నాయి. ఇలాంటి వేళ.. పాలనాపరమైన అంశాలపై మరింత ఫోకస్ పెట్టాల్సిన అవసరం తెలంగాణ సీఎంకు ఉంది.

# ఏది న్యాయ విచారణ సంఘం?

హైదరాబాద్,తెలంగాణలో గత పదేండ్ల కాలంలో జరిగిన విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు, కొత్త థర్మల్ విద్యుత్తు కేంద్రాల నిర్మాణంపై విచారణ జరిపేందుకు గత మార్చి 14న రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి తాత్కాలిక ఏకసభ్య విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. అయితే, ఈ పేజీ కమీషన్ విచారణ తీరును వ్యతిరేకిస్తూ మాజీ సీఎం 12 కేసీఆర్ సుదీర్ఘ లేఖ రాశారు. ఈ లేఖపై నాయకులు భట్టి విక్రమార్క, నిరంజన్ కాంగ్రెస్ అంతెత్తున లేచారు. ఈ విషయంపై హైకోర్టు జోక్యం చేసుకోవాలని, కోర్టు ధిక్కారం కింద పరిగణించాలని నానా హడావుడి చేశారు. దీనితో రేవంత్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమీషన్ ఏమిటి? అసలు అది న్యాయ విచారణ కమిషనా? లేక కేవలం విచారణ సంఘమా? దాని పరిమితులు ఏమిటి? కోర్టు ధిక్కారమనే ప్రస్తావన ఇందులో ఎందుకు వచ్చింది? అనే పలు ప్రశ్నలు సామాన్యుల నుంచి మేధావుల వరకూ అందరినీ తొలిచివేస్తున్నాయి. విచారణ లోతుల్లోకి వెళ్తే.. ప్రభుత్వం ఏర్పాటు చేసింది విచారణ సంఘం మాత్రమేనని, న్యాయ విచారణ కమిషన్ కాదని అర్థమవుతోంది. దేశంలోని పలు హైకోర్టులు, సుప్రీంకోర్టు జడ్జిలు, న్యాయస్థానాల తీర్పులు ఈ పరిశీలన సుస్పష్టం అవుతున్నాయి.



హైకోర్టు కుదరదని చెప్పడంతో..

కేసీఆర్ హయంలో జరిగిన పనులకు సంబంధించి అటు విద్యుత్తు కొనుగోళ్ల మీద జస్టిస్ నర్సింహారెడ్డి విచారణ కమీషన్, ఇటు కాళేశ్వరం మీద జస్టిస్ ఘోష్ విచారణ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే, అంతకు ముందే విద్యుత్తు కొనుగోళ్లు, కాళేశ్వరం ప్రాజెక్టుపై సిట్టింగ్ జడ్జి న్యాయ విచారణ కమీషన్ ఏర్పాటు చేస్తామంటూ రేవంత్ ప్రభుత్వం. ఇదే విషయమై హైకోర్టును ఆశ్రయించింది. అయితే, సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం.. సిట్టింగ్ జడ్జిని ఇవ్వడం కుదరదని ఉన్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. దీంతో చేసేదేమీలేక.. కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీస్ యాక్ట్-1952 ప్రకారం.. రేవంత్ సర్కారు రిటైర్డ్ జడ్జిలతో విచారణ సంఘాలను ఏర్పాటు చేయవలసి వచ్చింది.

న్యాయ విచారణ కమిషన్ ఏర్పాటుపై సుప్రీంకోర్టు ఏం చెప్పింది?

సిట్టింగ్ జడ్జి న్యాయ విచారణ కమిషన్ ఏర్పాటుకు సంబంధించి టీ ఫెన్ వాల్తేర్ అదర్స్ వర్సెస్ కేంద్రప్రభుత్వం అండ్ అదర్స్ కేసులో గతంలోనే సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీస్ యాక్ట్-1952 ప్రకారం.. న్యాయ విచారణ కమిషన్‌కు సిట్టింగ్ జడ్జి నేతృత్వం వహించవచ్చు. అయితే ఈ నియామకంతో ఇతర న్యాయపరమైన (కోర్టు) పనులకు ఎలాంటి ఆటంకాలు జరగకూడదని సుప్రీం. అలాగే, కోర్టు కేసులు పెండింగ్‌లో ఉండకూడదు. విచారణ సమయంలో సిట్టింగ్ జడ్జి పదవికి గౌరవభంగం కలుగకూడదు. న్యాయవ్యవస్థ స్వతంత్రతను కాపాడేలా విచారణ ఉండాలి. ముఖ్యంగా జాతి ప్రయోజనాలకు, తీవ్రమైన అంశాలకు సంబంధించిన కేసుల విషయంలో న్యాయ విచారణ కమీషన్ ఏర్పాటు జరగాలంటూ సుప్రీంకోర్టు పలు మార్గదర్శకాలను విడుదల చేసింది. ఒకవిధంగా విచారణ కమీషన్లకు సిట్టింగ్ జడ్జిలను ఇవ్వడం కుదరదంటూ పరోక్షంగా ధర్మాసనం తేల్చిచెప్పింది. దీని తర్వాతి కాలాల్లో రాష్ట్ర ప్రభుత్వాలు రిటైర్డ్ న్యాయమూర్తులతో విచారణ కమిటీలను ఏర్పాటు చేయడం ప్రారంభించింది. అలా అనేక విచారణ కమిటీలు ఏర్పాటయ్యాయి.

న్యాయ విచారణ కమీషన్.. విచారణ సంఘం మధ్య తేడా ఉందా?

కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీస్ యాక్ట్-1952 ప్రకారం ఏర్పాటైన కమిటీకి పదవీ విరమణ చేసిన న్యాయమూర్తిని నియమిస్తే అది న్యాయ విచారణను అనుకొంటే పొరపాటే. న్యాయ విచారణ కమిషన్‌కు, విచారణ సంఘానికి చాలా తేడాలు ఉన్నాయి. కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీస్ యాక్ట్-1952 ప్రకారం ఏర్పాటైన ప్రతీ కమీషన్ న్యాయ విచారణ కమిషన్ కాదు. సాధారణ విచారణ సంఘం కూడా కావొచ్చు.

కోర్టు ధిక్కారం ఎలా అవుతుంది?

1958లో శ్రీరామకృష్ణ ధాల్మియా వర్సెస్ జస్టిస్ ఎస్ఆర్ టెండూల్, కేంద్ర ప్రభుత్వం కేసుకు సంబంధించి సుప్రీంకోర్టు చేసిన కీలక వ్యాఖ్యలను ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి. విచారణ సంఘాన్ని.. న్యాయ విచారణ కమిషన్‌గా పరిగణించాలని కోర్టు ఆ సందర్భంగా తేల్చిచెప్పింది. కమీషన్‌ను ఏర్పాటు చేసింది.. ఆ కమీషన్‌కు న్యాయపరమైన అధికారాలు ఉండబోవని. కమిటీ తీరుపై న్యాయ సమీక్ష చేసే అధికార విచారణ కనిపిస్తుంది. అలాగే, సివిల్ లేదా క్రిమినల్ కేసులకు సంబంధించి భవిష్యత్తులో ఏదైనా విచారణకు సాక్ష్యంగా ఈ కమిటీ నివేదికను పరిగణనలోకి తీసుకోలేదని గుర్తు చేసింది. పరిహారం చెల్లించాలని, జరిమానా విధించాలని లేదా ఫలానా శిక్ష విధించాలంటే ఈ కమిటీకి ఉండబోదని ఆ అధికారం పూర్తిగా కోర్టులదేనని. న్యాయస్థానం ముందు విచారణ కమిటీ అసలు ప్రత్యామ్నాయం కానేకాదని తేల్చిచెప్పింది. ప్రభుత్వం లేదా చట్టసభల అభీష్టం మేరకు ఏర్పాటైన కమీషన్ ఇచ్చిన నివేదిక కోర్టు తీర్పు కాబోదు. ఒక వేళ దానిని తీర్పుగా భావిస్తే, హైకోర్టు, సుప్రీంకోర్టు పాత్రలను ప్రభుత్వం, చట్టసభలే పోషించినట్లు అవుతుంది. న్యాయ ప్రక్రియలో శాసన వ్యవస్థ పూర్తిగా చొరబడినట్లు అవుతుంది. కమీషన్ నియామక అధికారం ద్వారా ప్రభుత్వం తమకు లేని న్యాయపరమైన అధికారాలను కల్పించకుందనే వాదన కూడా ఉంది. కమీషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయడమంటే న్యాయ విచారణాధికారాలను చేపట్టడం లేదని, దాని శాసనం, పరిపాలన దానికే పరిమితమని చెప్పడం జరిగింది. రేవంత్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమీషన్ కూడా ఇలాంటిదే. అలాంటి కమీషన్ విచారణ తీరును కోర్టు ధిక్కారంగా కాంగ్రెస్ నేతలు అభివర్ణించడం సమంజసంగా లేదు.

విచారణ సంఘం ఇలా..

విచారణ సంఘాన్ని కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి హైకోర్టు లేదా సుప్రీంకోర్టు రిటైర్డు న్యాయమూర్తి నేతృత్వం వహిస్తారు. రిటైర్డ్ న్యాయమూర్తి నేతృత్వం వహించడంతో ఇది న్యాయ విచారణ కమిషన్‌కు వీలులేదు. ఎందుకంటే, ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కమీషన్లు న్యాయ విచారణ కమిషన్లు కాబోవని, అవి న్యాయపరమైన ప్రక్రియను పూర్తి చేయబోవని 66 ఏండ్ల కిందటే దేశ అత్యున్నత ధర్మాసనం సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనం తీర్పు చెప్పింది. ఇలాంటి కమిటీలు ఇచ్చే నివేదికలకు లీగల్‌గా బైండింగ్ ఉండబోదు. ఈ కమిటీల తీర్పులు ఇవ్వలేవు. ప్రభుత్వానికి పనులు మాత్రమే చేయగలవు. ఆలను ప్రభుత్వం ఇవ్వవచ్చు, లేదా పక్కన పెట్టవచ్చు. నివేదికలోని అంశాలను భవిష్యత్తులో సాక్ష్యాలుగా కూడా పరిగణించడానికి వీలులేదు. ఎలాంటి శిక్షలను సూచించే పరిధి ఈ కమిటీలకు ఉండదు. స్వాతంత్ర్యంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ఇలాంటి కమిటీలు ఇచ్చిన నివేదికల తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు బుట్టదాఖలు చేసిన ఘటనలు కోకొల్లలు. ఇక, ఈ కమిటీలు ఇచ్చిన నివేదికలపై అభ్యంతరాలు ఉంటే కోర్టులకు వెళ్లే వీలు కూడా ఉంది.

న్యాయ విచారణ కమిషన్ ఇలా..

హైకోర్టులు లేదా ఏదైనా అంశంపై విచారణకు న్యాయ విచారణను ఏర్పాటు చేస్తే, ఆ కమిషన్‌కు ఆయా కోర్టుల అధికారాలు కూడా ఉంటాయి. సిట్టింగ్ జడ్జి ఈ కమీషన్లు ఏర్పాటవుతాయి. న్యాయ విచారణ కమిషన్ విచారణ పూర్తిగా కోర్టులాగానే ఉంటుంది. తమ ముందుకొచ్చిన కేసులో వాదప్రతివాదులకు నోటీసులు జారీ చేయడం, ఇరుపక్షాల వాదనలు వినడం, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించడం.. ఇవన్నీ చేశాకే నివేదిక తుదిరూపునకు వస్తుంది. న్యాయ కమిషన్ ఇచ్చే నివేదికపై ఆయా కోర్టులకు వాదప్రతివాదులు, సాక్షులు, కక్షిదారులు జవాబుదారీగా ఉండాలి. న్యాయ విచారణ కమీషన్ ఇచ్చిన నివేదికను ఆయా కోర్టులు ఆమోదిస్తే.. ఆ కోర్టు తీర్పు వెలువరించినట్లే అవుతుంది. న్యాయ విచారణ కమిషన్ ఇచ్చే నివేదికకు లీగల్ బైండింగ్ ఉంటుంది. నివేదికలోని అంశాలు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చే తీర్పుతో సమానం. కమిషన్ నివేదికలను కోర్టులు ప్రామాణికంగా తీసుకుంటాయి. భవిష్యత్తులో సాక్ష్యాలుగానూ పరిగణిస్తారు. శిక్షలను సూచించే అధికార పరిధి కూడా ఈ కమీషన్లకు ఉంటుంది.పై విషయాల పరిశీలన క్షుణ్ణంగా విశ్లేషిస్తే.. రేవంత్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కమిటీల న్యాయ విచారణ కమీషన్లు కావనేది స్పష్టమవుతోంది. ఇవి కేవలం విచారణ సంఘాలే. వీటికి ఎటువంటి లీగాలిటీ అనేది లేదు. రిర్డ్ న్యాయమూర్తుల నిషేధం ఏర్పాటైన ఈ కమిటీలు సాక్షుల వాంగ్మూలాలను రికార్డు చేస్తాయే.. ఏది న్యాయమో? ఏది అన్యాయమో? విచారణ చేసి తీర్పులు చెప్పే అధికారం వీటికి ఉండదు. ఇలాంటి కమిటీలు ఇచ్చే నివేదికను రాజ్యాంగ ధర్మాసనం (హైకోర్టులు లేదా సుప్రీంకోర్టు) ఇచ్చే తీర్పుతో సమానంగా చూడలేం. అలాగే, వారు సూచించే వాటిని అమలు చేయడానికి ఈ కమిటీలు కనీసం ప్రభుత్వ సూచనలేవు. మరి, కోర్టులు గతంలో న్యాయ విచారణ కమిషన్లను ఏర్పాటు చేయలేదా? అంటే.. చేశాయి కూడా. అయితే, నేరారోపణలు తీవ్రమైన ఘటనల్లో సాధారణంగా న్యాయ విచారణ కమిషన్లను కోర్టులు ఏర్పాటు చేశారు. ఉదాహరణకు.. 1985 జూలై 17న కారంచేడులో జరిగిన మారణకాండ కేసు విచారణ కోసం ఏర్పాటు చేసిన కమిషన్.. జ్యుడీషియల్ ఎంక్వైయిరీ కమిషనే. ఈ కమీషన్ నివేదిక ఆధారంగా చేసుకొనే సుప్రీం తుది తీర్పు వెలువరించింది. న్యాయ విచారణ కమిషన్ల నివేదికలకు కోర్టుల్లో విలువ ఉంటుంది. ఒకవిధంగా ఆ నివేదికలు కోర్టు తీర్పులాంటివే.అయితే, ఇవేమీ పట్టించుకోని రేవంత్ ప్రభుత్వం ఇప్పుడు విచారణ సంఘాన్ని ఏర్పాటు చేసింది. అంటే ఇది ఒక సివిల్ కోర్టు తీర్పుపై (ఎస్ఈఆర్‌సీ ఆమోదించిన నిర్ణయంపై) ప్రభుత్వం విచారణకు ఆదేశించడమే అవుతుంది. హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తిగా విధులు నిర్వహించారు. నర్సింహారెడ్డికి ఈ విషయాలు తెలియడానికి లేదు ఆయనైనా ఈ బాగు ప్రభుత్వ పెద్దలకు తెలియజేసేది. అయితే, అలా జరగలేదు. అంతేకాదు.. విచారణ పూర్తికాకుండానే మీడియా సమావేశం నిర్వహించడం కూడా నిబంధనల ఉల్లంఘన కిందికే వస్తుందని నిపుణులు చెబుతున్నారు. వీట న్నింటిని తీసుకుంటే న్యాయమూర్తి నర్సింహారెడ్డి కమిటీ.. కేసీఆర్ పాలనలోని గత ప్రభుత్వంపై దురుద్దేశపూర్వకంగా వ్యవహరిస్తున్నదని స్పష్టమవుతోంది.

# ఎంత దూరమో...?

హైదరాబాద్,రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న ఇద్దరు కీలక నేతలు, ప్రాంతీయ పార్టీల అధినేతలకు ఒకే రకమైన పరిస్థితి ఏర్పడింది. ఆ ఇద్దరూ ఎవరో కాదు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వైసీపీ అధినేత జగన్. ఈ ఇద్దరు నేతలూ అధికారంలో ఉన్నపుడు చాలా దూకుడుగా ఉండేవారు అని చెబుతారు.తామే శాశ్వతంగా అధికారంలో ఉంటామని వారు బహుశా అనుకున్నారో ఏమో కానీ ప్రత్యర్ధులను అసలు పట్టించుకోలేదు. ప్రతిపక్షాలను ఏ మాత్రం ఖాతరు చేయలేదు పదేళ్ల పాటు సీఎంగా పనిచేసిన కేసీఆర్ ప్రతిపక్షాలను చీల్చి చెండాడారు. విపక్షం అన్నది అసెంబ్లీలో లేకుండా చేశారు.కాంగ్రెస్ టీడీపీ వైసీపీ ఇలా అన్ని పార్టీలను చీల్చి బీఆర్ఎస్ లో కలిపేసుకున్నారు. ఇక 2018లో కాస్తా ఎక్కువ సీట్లు సాధించిన కాంగ్రెస్ కి విపక్ష హోదా లేకుండా ఆ ఎమ్మెల్యేలను లాగేసుకున్నారు. అలా రాజ్యం చేసిన కేసీఆర్ అనూహ్యంగా 2023 ఎన్నికల్లో ఓటమి పాలు అయ్యారు.దాంతో ఆయన మాజీ అయ్యారు. ఇక ఆరు నెలలు అయింది మాజీ సీఎం అన్న ట్యాగ్ ని కేసీఆర్ అసలు భరించలేక పోతున్నారు అని అంటున్నారు. ఆయన అసెంబ్లీకి రావడమే మానుకున్నారు. సీఎం గా పనిచేసిన చోట విపక్షంగా ఉండడం ఏమిటి అని ఆయన ఆలోచిస్తున్నట్లుగా ఉంది. దాంతో ఆయన అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉన్నారు.సీఎం గా రేవంత్ రెడ్డి ఉంటే ఆయనని ఫేస్ చేయడం కూడా ఇష్టం లేనట్లుగా కేసీఆర్ వైఖరి ఉంది. దాంతో అసెంబ్లీ సమావేశాలు ఉంటే కేటీఆర్ హరీష్ రావు వెళ్ళి వస్తున్నారు. వారే విపక్ష నేత పాత్ర పోషిస్తున్నారు. అలా కేసీఆర్ అసెంబ్లీకి దూరం అయిపోయారు.సీన్ కట్ చేస్తే ఏపీలో జగన్ పరిస్థితి అలాగే ఉంది. ఆయన కూడా అసెంబ్లీకి రాకూడని అన్నట్లుగా సాకులు వెతుక్కుంటున్నారు అని అంటున్నారు. ప్రతిపక్ష నేత హోదా కావాలని ఆయన కోరుతున్నారు. నిజానికి ఈ హోదా కావాలని అడిగిన పార్టీలు అయితే ఇప్పటిదాకా లేవనే అంటున్నారు.హోదా ఇవ్వడం అన్నది సంఖ్యా బలం బట్టి ఉంటుందని సభా సంప్రదాయాలు చెబుతున్నాయి. రాజ్యాంగం ఏమి చెప్పింది చట్టాలు ఏమిటి అన్నది ఎవరూ లోతుగా వెళ్లి చూడటం లేదు. అసలు దేశంలో ఏమి జరుగుతోంది, ఎక్కడ ఏ విధంగా దానిని అనుసరిస్తున్నారు అనే చూస్తున్నారు. ఆ విధంగా చూస్తే కనుక మొత్తం చట్టసభలో పదవ వంతు వచ్చిన పార్టీకే విపక్ష హోదా ఇస్తారు. అదే ఆనవాయితీగా వస్తోంది.దాంతో హోదా సంగతి పక్కన పెట్టి ప్రజా సమస్యల మీద అసెంబ్లీలో చర్చించడానికి జగన్ కి ఏమిటి అభ్యంతరం అన్న ప్రశ్నలు వస్తున్నాయి. అయితే జగన్ అసెంబ్లీలో సీఎం ప్లేస్ లో చంద్రబాబుని ఫేస్ చేయడానికి ఇబ్బంది పడుతున్నారని అంటున్నారు. 151 సీట్లతో అయిదేళ్ల పాటు ఆయన తిరుగులేని అధికారాన్ని నడిపారు. అసెంబ్లీలో వైసీపీ హవా సాగింది. ఆనాడు విపక్ష స్థానంలో ఉన్న చంద్రబాబుని వైసీపీ నేతలు దారుణంగా విమర్శించారు, అవమానించారు.అపుడు అలాంటి పరిస్థితులు జరగడం వల్లనే ఇపుడు వైసీపీ అసెంబ్లీకి వెళ్ళేందుకు ఆలోచిస్తోంది అని అంటున్నారు. అసలే 11 మంది ఎమ్మెల్యేలు దాంతో సభలో ఎలా అన్నది ఒక విషయం అయితే సభలోకి వెళ్ళేందుకు అహం అడ్డు వస్తోందని కూడా అంటున్నారు.ఇలా అక్కడ కేసీఆర్ ఇక్కడ జగన్ ఇద్దరూ కూడా తమ దూకుడు రాజకీయం తో తామే చట్ట సభలకు దూరం అవుతున్నారు అని అంటున్నారు. ప్రజా సేవకు నెగ్గామని అనుకుని ఉంటే ప్రజలే అంతిమ ప్రభువులు అని భావించి ఉంటే విపక్షాన్ని గౌరవించి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదు కదా అని అంటున్నారు.పొరుగున ఉన్న ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్ హాయిగా విపక్షంలో కూర్చుంటారు. ఆయనను అధికార బీజేపీ కూడా గౌరవిస్తోంది. దానికి కారణం ఆయన అధికారంలో ఉన్నప్పుడు ఎక్కడా మిడిసి పడలేదు, విపక్షం గౌరవం వారికి పూర్తిగా ఇచ్చారు. అందువల్లనే ఆయనకు తిరిగి ఆ గౌరవం లభిస్తోంది. ఓడలు బళ్ళు కావడం సహజం. మరి అది తెలిసి కూడా అంతా తామే అన్నీ తామే అని అనుకోబట్టే ఈ ఇబ్బందులు అని కేసీఅర్ జగన్ లను చూసిన వారు అనుకుంటున్నారు.

# బిజెపి వెనకడుగు

న్యూఢిల్లీ,ప్రజలు సంపూర్ణ సాధికరాత సాధించేలా దేశంలో పథకాలు అమలు కావడం లేదు. నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతోంది. ఆరోగ్యం అందని ద్రాక్షగా మారింది. విద్య విలాస వస్తువుగా మారింది. ఇలాంటి అసమనాతలను రూపుమాపేందుకు పాలకులు చిత్తశుద్ధితో కృషి చేయాలి. ఆనాటి పాలకుల దూరదృష్టి లోపం కారణంగా మనకు వారసత్వంగా వచ్చిన సకల అవలక్షణాలు ప్రజలను ఇంకా దరిద్రంలోనే ముంచెత్తుతున్న వేళ పాలకులు గతాన్ని నెమరేసుకుని ముందుకు సాగాల్సిన వేళ ఇది. దేశంలో ఇప్పటికీ సరైన ప్రజారోగ్య వ్యవస్థ లేదు. వ్యవసాయరంగం కుంగి కృశించిపోతోంది. రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఆహార ధాన్యాలకు మద్దతు ధరలు అందడం లేదు. విద్య మిథ్యగా మారింది. ఉద్యోగాల కల్పన అంతంత మాత్రంగానే ఉంది. ఈ అసమానతల తొలగింపునకు రాజకీయ సంకల్పం బలంగా ఉండాలి. ధనరాజకీయాలను మార్చాల్సిన అవసరం ఉంది. రాజకీయాల్లో నిజాయితీపరులు రావాలి. దేశమంటే అంకితభావం ఉన్న వారి చేతుల్లో పాలన ఉండాలి. అప్పుడే మనం మారుతాం. డబ్బుతో ఓట్లు కొనుగోలు చేసే సంస్కృతికి చరమగీతం పాడకపోతే పెనుముప్పు రాగలదని ప్రజలు కూడా గుర్తించాలి. అప్పటి వరకు గణతంత్రాలు ఎన్నయినా మార్పు రాదు. మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత ఈ పదేదేళ్లలో ఇచ్చిన హామీలను అమలు చేసే సంకల్పం లోపించింది. ప్రధానంగా ధరల పెరగుదల విషయంలో పట్టింపు లేకుండా పోయాయి. ఆహారధాన్యాలు ఉత్పత్తి అవుతున్నా వాటికి ధరలు దక్కడం లేదు. గోదాముల్లో ధాన్యం మగ్గుతున్నా బయటకు రావడం లేదు. అలాగే దిగుమతులు కూడా తగ్గడం లేదు. కాంగ్రెస్ తరహా రాజకీయాలు చేస్తున్నారే తప్ప ఆదర్శ రాజకీయాలకు పెట్టింది పేరయిన బిజెపి ఇప్పుడా ముసుగు నుంచి బయటపడింది. ఇటీవలి పరిణామాలు కుటిల రాజకీయాలకు పరాకాష్టగా చెప్పుకోవాలి. బిజెపి లాంటి పార్టీ ఇలాంటి రాజకీయాలు చేయడం వల్ల సహజంగానే దానికున్ని ఇమేజ్ కాస్తా కరిగిపోయేలా చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్ఠ మసకబారినా, ప్రధానంగా బిజెపికి రాజకీయాలకు చెరగని మచ్చని తెచ్చి పెట్టాయి. అవినీతి రహితంగా సాగుతుందన్న ప్రచారం ఊదర గొడుతున్నారు. మూడోసారి పగ్గాలు చేపట్టిన మోడీ క్షేత్రస్థాయిలో ప్రజల ఇక్కట్లను గుర్తించి పాలన సాగించాల్సి ఉంది. అవినీతి లేకున్నా అక్రమ రాజకీయాలు సాగుతూనే ఉన్నాయి. అయితే కాంగ్రెస్ తరహా రాజకీయాలకు పెద్ద ఎత్తున తెరతీసారు. తన వ్యక్తిగత ప్రతిష్టను పెంచుకునేలా చేసుకుంటున్నారు. పాలనలో మాత్రం అంతగా దూసుకుని పోవడం లేదు. జిఎస్టీ భారాలతో ప్రజలకున్న ఆశలు అడియాశల య్యాయి. అమిత్‌షా, మోడీ ద్వయం తమ కనుసన్నల్లో పార్టీ వ్యవహారాలను నడుపుతున్నారు. కాంగ్రెస్ విముక్త భారత్ లక్ష్యంగా చేస్తున్న రాజకీయాలు ఒక్కోసారి వెగటుగా ఉంటాయనడానికి ఇటీవలి పరిణామాలు,ఫలితాలు ఉదాహరణగా చెప్పుకోవాలి. కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసే క్రమంలో చేస్తున్న పనులన్నీ దేశహితం కోసమేనని సరిపెట్టుకోలేం. గవర్నర్ వ్యవస్థ అభాసుపాలవుతోంది. మిగతా నాయకులకు, మిగతా పార్టీలకు, భారతీయ జనతా పార్టీకి చెందిన మోదీ,షాలకు కూడా తేడా లేదని ప్రజలు గుర్తించారు. ఈ క్రమంలోనే తప్పటడుగులు వేస్తున్నారని గుర్తించి ప్రజలు ఒకింత హెచ్చరిక చేశారు. దేశమంతటా అన్ని రాష్ట్రాలలో భారతీయ జనతాపార్టీ పతాకం రెపరెపలాడాలన్నది ఈ ఇరువురి నాయకుల కోరిక! కాంగ్రెస్ పార్టీ

# చంద్రబాబు, పవన్ బాటలోనే జగన్ ... బిజెపికే ఫుల్ సపోర్ట్..!!



అమరావతి,ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాల్లో మరో కీలక పరిణామం జరిగింది. రాష్ట్రంలో ఏ కూటమి చేతిలో అయితే చిత్తుగా ఓడిపోయారో అదే కూటమికి రాష్ట్రం మద్దతిస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. లోక్ సభ స్పీకర్ ఎన్నికల్లో బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికే వైఎస్ జగన్ పార్టీ మద్దతిస్తోంది. ఇలా వైసిపి నలుగురు ఎంపీ ల మద్దతు కూడా ఎండిఏకు దక్కింది. ఆంధ్ర ప్రదేశ్ లో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి కలిసి పోటీచేసాయి. ఈ చేతిలో వైసిపి ఘోర కూటమిని చవిచూసి అధికారాన్ని కోల్పోయింది. అటు రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో టిడిపి... ఇటు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంలో బిజెపి భాగస్వామ్యం అయ్యాయి. ఇలా తమను ఓడించిన ఎండిఏకే వైసిపి మద్దతివ్వడం ఆసక్తికర పరిణామం.

ఓడించిన ఎండిఏకే జగన్ మద్దెందుకు..:

ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు ఆసక్తికర తీర్పు ఇచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 151 సీట్లు ఇచ్చిన వైసిపి ఈసారి కేవలం 11 సీట్లకు పరిమితం చేసారు... ఆనాడు తిరస్కరించిన టిడిపి మళ్లీ నెత్తిన పెట్టుకున్నారు.

టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఏకంగా 164 ఎమ్మెల్యే, 21 ఎంపీ సీట్లు గెలుచుకున్నాయి. ఈ ఓటమి తర్వాత జగన్ పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. ఇలా అధికారా న్ని కోల్పోగానే అలా ఇబ్బందులు ప్రారంభమయ్యాయి. ప్రజా ధనం దుర్వినియోగం చేసారని, ప్రభుత్వ ఫర్నీచర్ సొంతానికి వాడుకున్నాడని, అధికారంలో వుండగా అవినీతి, అక్రమాలకు పాల్పడినట్లు జగన్ పై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇలా జగన్ ఎక్కడ దొరుకుతాడా... ఎలా ఆటాడుకున్నామా అని ఎదురుచూస్తోంది చంద్రబాబు ప్రభుత్వం. అయితే ఇప్పటికే జగన్ పై అనేక అవినీతి కేసులు ఉన్నాయి...అవన్నీ వివిధ కోర్టుల్లో విచారణలో ఉన్నాయి. గత ఐదేళ్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్నారు... కేంద్ర ప్రభుత్వంతో సఖ్యతగా ఉన్నారు కాబట్టి ఈ కేసుల్లో అంత సీరియస్ రియాక్షన్ చూడలేదు. కానీ ఇప్పుడు అధికారం పోయింది కాబట్టి ఏ క్షణంలో ఏమైనా జరగొచ్చు. కాబట్టి ఇప్పటికే రాష్ట్రంలో చంద్రబాబు సర్కార్ మొదటి టార్గెట్ గా వైఎస్ జగన్ వున్నాడు. ఇక కేంద్ర ప్రభుత్వంతోనూ పెట్టుకుంటే తనపని అయిపోయినట్లేనని జగన్ కు తెలుసు. అందుకే వైసిపి ఓడించేందుకు టిడిపి, జనసేన పార్టీలతో జతకట్టినా ఆయన బిజెపికే మద్దతుగా నిలిచారు. స్పీకర్ వైసిపికి చెందిన నలుగురు ఎంపీలు బిజెపి పక్షనే నిలవనున్నారు.

# తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధిగా జితేందర్ రెడ్డి



హైదరాబాద్,పార్లమెంట్ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరిన బీజేపీ నేత ఏపీ జితేందర్ రెడ్డికి కాంగ్రెస్ కీలక బాధ్యతలు అప్పగించింది. ఈ క్రమంలో ఆయన ఈరోజు ఉదయం ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధిగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు..ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ హక్కుల కోసం కృషి చేస్తానన్నారు. విభజన అంశాల పరిష్కారం, కృష్ణానదిలో సమాన వాటా, రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా చెప్పారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధుల సాధన కోసం పని చేస్తానని చెప్పారు. మరోవైపు స్పోర్ట్స్ అడ్వైజర్ గా రాష్ట్రంలో క్రీడా సౌకర్యాలను మెరుగు పరిచేందుకు కృషి చేస్తానని, తెలంగాణను స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తానన్నారు. 2036లో ఒలింపిక్స్ క్రీడలను నిర్వహించే అవకాశం భారత దేశానికి వస్తే.. హైదరాబాద్ లోనూ కొన్ని ఈవెంట్ నిర్వహించేలా తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు.

# కేసీఆర్ కు ఆ తత్వం బోధపడిందా?

హైదరాబాద్,గతేడాది అసెంబ్లీ ఎన్నికల్లో చావుదెబ్బ తిని స్వయంగా ఎమ్మెల్యేగా కూడా ఓడిన కేసీఆర్.. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఒక్క సీటును కూడా సాధించలేకపోయారు. మరోవైపు జంపింగ్ జపాంగులు చోటు చేసుకుంటున్నాయి. రాజ్యసభ సభ్యుడు, కేసీఆర్ కు కుడి భుజంలా వ్యవహరించిన కేకే (కంచర్ల కేశవరావు)తోపాటు భద్రాచలం, ఖైరతాబాద్, జగిత్యాల, బాన్సువాడ, స్టేషన్ ఘనపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్, సంజయ్ కుమార్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, కడియం శ్రీహరి కాంగ్రెస్ లోకి జంప్ చేశారు.పార్టీలో ఎవరూ ఉన్నా ఎవరు పోయినా తనకేం కాదని కేసీఆర్ వ్యవహరిస్తుండటంతోనే పరిస్థితి ముదిరి పాకానపడుతోందని అంటున్నారు. పరిస్థితులు బాగోనప్పుడు ఎక్కడ తగ్గాలో అక్కడ తగ్గాలని.. ఇది కేసీఆర్ కు తెలియంది కాదని చెబుతున్నారు. అయినా సరే కేసీఆర్ లో అహంభావం చాయలు ఇంకా పోలేదని.. అందుకే ఆ పార్టీలో నేతలు కాంగ్రెస్ పార్టీలోకి జంప్ అయిపోతున్నారని విశ్లేషిస్తున్నారు.ఇప్పటికే ఒక ఎంపీ, ఐదుగురు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరిపోయారు. మరికొందరు ఈ వరుసలో ఉన్నారని టాక్ నడుస్తోంది. ఇంకొందరు బీజేపీలో చేరడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారని తెలుస్తోంది. ఇలాగే జరిగితే వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి ప్రధాన పోటీ కాంగ్రెస్ పార్టీ, బీజేపీ మధ్యే ఉంటుందని విశ్లేషణలు సాగుతున్నాయి.కేసీఆర్ వయసు రీత్యా కానీ, అనారోగ్యం రీత్యా కానీ అంతకుముందులా వాడి వేడి ఆయనలో కనిపించడం లేదని అంటున్నారు. అధికారంలో ఉన్న తొమ్మిదన్నరేళ్లు ఆయన ప్రగతి భవన్ లేదంటే ఎర్రవల్లి ఫామ్ హౌస్ లోనే మకాం వేశారని గుర్తు చేస్తున్నారు. ఎమ్మెల్యేలు, ద్వితీయ శ్రేణి నేతల సంగతి దేవుడెరుగు.. మంత్రులకే ఆయన దర్శనం దుర్లభమైన సందర్భాలు ఉన్నాయని విమర్శలు వచ్చాయి.పార్టీకి తన కుమారుడు కేటీఆర్ ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంటుగా నియమించినప్పటికీ మాస్ లీడర్ గా ఎదగడంలో ఆయన వైఫల్యం కనిపిస్తోందని అంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాస్ లీడర్ గా, సామాన్య ప్రజలు ఇష్టపడే నాయకుడిగా అవతరిస్తే .. ఈ విషయంలో కేటీఆర్ ఆయన దరిదాపుల్లో కూడా లేరని గుర్తు చేస్తున్నారు. అధికారం పోయినా కేటీఆర్ అహంకారపూరిత మాటతీరు బీఆర్ఎస్ కు నష్టం చేస్తున్నాయని అంటున్నారు.మరోవైపు అధికారంలో ఉన్న తొమ్మిదన్నరేళ్లలో



పార్టీ నాయకులకు అందుబాటులో లేకుండా వ్యవహరించిన కేసీఆరే ప్రస్తుత బీఆర్ఎస్ దుస్థితికి కారణమని చెబుతున్నారు. ముందు అధినేత మారాలని బీఆర్ఎస్ శ్రేణులు కూడా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి.ఈ నేపథ్యంలో కేసీఆర్ ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను, రాజ్యసభ సభ్యులను, పార్టీలో ఇతర ముఖ్య నేతలను కలవడానికి నిర్ణయించారు. వారిని ఫామ్ హౌస్ కు పిలిపించి మాట్లాడటం, కలిసి లంచ్ చేయడం, వారితో ఫొటోలు దిగడం వంటివి చేసి పంపించడం మొదలుపెట్టారు.మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని.. ప్రజలు ఇప్పటికీ మన పక్షానే ఉన్నారని పార్టీ నేతలకు కేసీఆర్ చెబుతున్నారు. ఎవరూ తొందరపడి వేరే పార్టీల్లోకి వెళ్లొద్దని సూచిస్తున్నారు.ఇంకోవైపు రేవంత్ రెడ్డి తమ పార్టీ ఎమ్మెల్యేలను లాక్కుంటున్నారని కేటీఆర్ మండిపడుతున్నారు. నైతిక విలువలు గురించి చెబుతున్నారు. అయితే ఆయనకు అంతేస్థాయిలో నెటిజన్ల నుంచి గట్టిగా కౌంటర్లు పడుతున్నాయి. తెలంగాణలో టీడీపీ శాసనసభా పక్షం అనేది లేకుండా మొత్తాన్ని బీఆర్ఎస్ లో విలీనం చేసుకున్నారని.. కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కనీయకుండా ఆ పార్టీకి చెందిన 12 మంది ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారని గుర్తు చేస్తున్నారు. అప్పుడు ఈ నైతిక విలువలు గుర్తుకు రాలేదా అని నిలదీస్తున్నారు.ఈ నేపథ్యంలో జంపింగ్ జపాంగులు మాత్రం తగ్గే పరిస్థితి కనిపించడం లేదని అంటున్నారు. నీవు నేర్పిన విద్యయే నీరజాక్ష అన్నట్టు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి దూకే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు.

# ఏపీ లాంటి స్టేట్ ఉంటే మోడీ అయిదేళ్లూ ప్రధానే !



అమరావతి,దేశంలో ఎక్కడా లేని రాజకీయం ఏపీలో ఉంది. ఇక్కడ రాజకీయ పార్టీలు ప్రత్యర్థులుగా భావించడంలేదు. శత్రువులుగా ఒకరిని ఒకరు చూసుకుంటున్నాయి. దాంతో అవతల పక్షాన్ని అణచాలని ఎత్తులు పై ఎత్తులు వేస్తున్నాయి. ఇది కాస్తా కేంద్రంలోని బీజేపీకి బాగా ఉపయోగపడుతోంది.కేంద్రం సాయంలో ఏపీలో ప్రత్యర్ధిని పూర్తిగా దెబ్బ తీయాలని అధికారంలో ఉన్న పార్టీ భావిస్తే ఆ పరిస్థితి లేకుండా చేసుకోవడానికి ప్రత్యర్ధి పక్షం కూడా కేంద్రంలో బీజేపీకి జై కొడుతోంది. 2014 నుంచి ఇదే కథ సాగుతోంది. ఉమ్మడి ఏపీలో ఈ విధంగా లేదు. ప్రతిపక్షాలు అంటే వారి రాజకీయ విధానం వేరుగా ఉండేది.కానీ గత పదేళ్ళుగా చూస్తే టీడీపీ వైసీపీ ఢిల్లీలో దోస్తీ ఏపీలో కుస్తీ అన్నట్లుగా సాగుతున్నాయి. దీని వల్ల ఏపీకి మేలు జరగకపోగా బీజేపీ ఈ రెండు పార్టీలను తన రాజకీయ అవసరాలకు ఎంచక్కా వాడుకుంటోంది. కేంద్రంలో బీజేపీకి లోక్ సభలో తెలుగుదేశంతో అవసరం ఉంది. ఆ పార్టీకి 16 మంది ఎంపీలు ఉన్నారుదాంతో ఎన్డీయేలోకి చేర్చుకుంది. మూడు పార్టీలు కలసి పోటీ చేసి తాజా ఎన్నికల్లో గెలిచాయి. అలా కేంద్ర మంత్రివర్గంలో టీడీపీ చేరింది. ఏపీ మంత్రివర్గంలో బీజేపీ చేరింది. ఇది ఒక రాజకీయ విధానం. దీనిని తప్పు పట్టాల్సింది లేదు. మరి ఏపీలో టీడీపీ బీజేపీతో పోటీ పడి చిత్తుగా ఓటమి పాలు అయిన వైసీపీ రాజకీయ విధానం ఎలా ఉండాలి. ఈ పార్టీలకు పూర్తి భిన్నంగా ఉండాలి.బీజేపీ ఉన్న ఎన్డీయే ప్రభుత్వానికి వారు దూరంగా ఉండాలి. కానీ స్పీకర్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్ధికి మద్దతు ఇవ్వడం ద్వారా ఎన్డీయేకు బయట నుంచి మిత్రుడిగా వైసీపీ మారిపోయింది. దానికి కారణం వైసీపీ సొంత అవసరాలు తప్ప ఏపీ ప్రయోజనాలు ఏమీ కావు అని అంటున్నారు. ఒక వేళ ఏపీ ప్రయోజనాలు ఉండి ఉంటే ప్రత్యేక హోదా మీద కండిషన్ పెట్టాలి. స్టీల్ ప్లాంట్ విషయంలో ప్రైవేటీకరణను ఆపు చేయించాలి. విభజన హామీలను తీర్చాలని కోరాలి.అసలు ఈ ఆయాసం అంతా ఎందుకు కూటమి కట్టిన పార్టీలు అవన్నీ చూసుకుంటాయి. తనకు ప్రత్యర్ధిగా ఎదురు నిలిచి తనను ఓడించిన పార్టీకి మద్దతు ఇవ్వడం దేశ రాజకీయాల్లో ఎక్కడైనా చూశారా అని అంతా అంటున్నారు. అది ఏపీ విషయంలోనే జరిగింది అని అంటున్నారు. అది కొత్త ఏమీ కాదు, 2014 నుంచి 2019 దాకా కూడా ఇలాగే వైసీపీ మద్దతు ఇచ్చింది. ఆనాడూ బీజేపీ టీడీపీ కలసి వైసీపీని ఓడించాయి. అయినా ఓకే అనుకుని మద్దతుగా నిలిచింది.ఇక 2019 నుంచి 2024 దాకా తెలుగుదేశం పార్టీ కూడా బీజేపీకి మద్దతు ఇస్తూ వచ్చింది. రాష్ట్రపతి ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇవ్వడమే కాదు కీలకమైన బిల్లులలోనూ మద్దతు ఇస్తూ వచ్చింది. ఆనాడు ఏపీలో టీడీపీని టార్గెట్ చేసి మరీ బీజేపీ ఓడించినా టీడీపీ అదే బీజేపీకి మద్దతుగా నిలిచింది. ఈ వింత రాజకీయం మూలంగానే ఏపీ ప్రయోజనాలు పూర్తిగా పక్కకు పోతున్నాయని అంటున్నారుఏపీలో కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడానికి వైసీపీకి ఏమి అవకాశాలు ఉంటాయని కూడా అంటున్నారు. అయినా సరే గతంలో చంద్రబాబు అనుసరించిన విధానమే ఇపుడు జగన్ అనుసరిస్తారు. ప్రత్యేక హోదా జగన్ అడగలేదు, స్టీల్ ప్లాంట్ జగన్ ప్రైవేట్ పరం చేస్తున్నారు అని బాబు ఆరోపించేవారు.ఈ విషయాలు కేంద్ర పరిధిలో అని తెలిసినా ఆయన బీజేపీని పల్లెత్తు మాట అనేవారు కాదు.ఇపుడు జగన్ అదే చేస్తారు. ప్రత్యేక హోదా విషయంలో మళ్లీ ఆయన గొంతు విప్పుతారు. అలాగే స్టీల్ ప్లాంట్ విషయంలో తప్పు టీడీపీదే అంటారు. ఇలా రెండు పార్టీ ఏపీ గల్లీలో రాజకీయ రచ్చ చేసుకుంటాయి కానీ బీజేపీని పల్లెత్తు మాట అనవు. అదే కేంద్రంలోని బీజేపీ పెద్దలకు కూడా కావాల్సింది.వైసీపీ అవసరం రాజ్యసభలో బీజేపీకి ఉంది అక్కడ ఆ పార్టీకి 11 మంది ఎంపీలు ఉన్నారు. ఎన్డీయేకు పూర్తి బలం లేదు. దాంతో జగన్ ని అలా చేరదీస్తున్నారు అని అంటున్నారు. ఇలా జగన్ తో ఉంటూ బాబుకు అలా బాబుని ఎన్డీయేలో చేర్చుకుని జగన్ కి చెక్ పెడుతూ బీజేపీ కేంద్ర పెద్దలు తమ రాజకీయాన్ని బాగా కొనసాగిస్తున్నారు అని అంటున్నారు.ఎన్డీయేకు లోక్ సభలో 293 మంది ఎంపీల మద్దతు ఉంది, వైసీపీ మద్దతుతో అది 297కి పెరిగింది. ఇపుడు ఇందులో నుంచి టీడీపీ 16 మందిని మైనస్ చేసినా ఎన్డీయే బలం 281 అవుతుంది. అంటే టీడీపీ ఏమీ అనకుండా ఇలా బయట మద్దతు అన్న మాట. అలాగే వైసీపీని చెక్ పెట్టేందుకు ఎటూ ఏపీలో ఎన్డీయే సర్కార్ ఉంటుంది. ఇలా రెండు పార్టీలను చక్కగా బ్యాలెన్స్ చేస్తూ పోతున్న బీజేపీ ఆ పార్టీ అధినేత మోడీ అయిదేళ్ళూ అధికారంలో ఉంటారు అనడానికి ఎలాంటి సందేహాలూ లేవనే అంటున్నారు. ఎనీ డౌట్స్.

## అమిత్ షాపై అభ్యంతకర వ్యాఖ్యలు

లక్నో, కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై అభ్యంతకర వ్యాఖ్యలు చేశారన్న ఆరోపిస్తూ దాఖలు చేసిన పరువునష్టం కేసులో జులై 2వ తేదీన తమ ఎదుట వ్యక్తిగతంగా హాజరుకావాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఎంపి-ఎమ్మెల్యే కోర్టు బుధవారం ఆదేశించింది. ఈ కేసులో తనను కూడా ప్రతివాదిగా చేర్చుకోవాలంటూ రాంప్రతాప్ అనే వ్యక్తి చేసిన అభ్యర్థనను పిటిషనర్ తరఫు న్యాయవాది సంతోష్ కుమార్ పాండే వ్యతిరేకించారు. రాంప్రతాప్ అనే వ్యక్తి బాధితుడిని కాని ఈ కేసుతో సంబంధం ఉన్న వ్యక్తి కాని కాదని పాండే వాదించారు. అయితే పాండే వాదనను రాహుల్ గాంధీ తరఫు న్యాయవాది కాశీ ప్రసాద్ శుక్లా తోసిపుచ్చారు. అయితే ఇరువురి వాదనలు విన్న న్యాయస్థానం రాం ప్రతాప్ అభ్యర్థనను కొట్టివేస్తూ జులై 2న తుదపరి విచారణ రోజున రాహుల్ గాంధీ వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని ఆదేశించింది. అమిత్ షాపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ 2018లో రాహుల్ గాంధీపై

# బలరామ్ జాఖడ్ తరవాత బిర్లా



న్యూఢిల్లీ,రాజస్థాన్‌కు చెందిన బలరామ్ జాఖర్ వరుసగా రెండు పర్యాయాలు లోక్‌సభ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆయన తొమ్మిదిన్నరేళ్లకు పైగా లోక్‌సభ స్పీకర్‌గా ఉన్నారు. మొదటి పదవీకాలం 22 జనవరి 1980 నుండి 15 జనవరి 1985 వరకు పూర్తి చేశారు. దీని తరువాత, మళ్లీ లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. 16 జనవరి 1985 నుండి 18 డిసెంబర్ 1989 వరకు స్పీకర్‌గా కొనసాగారు. ఆ తర్వాత మధ్యప్రదేశ్‌తోపాటు ఇతర ప్రాంతాలకు గవర్నర్‌గా కూడా పనిచేశారు. ఇక అంతకు ముందు తెలుగు వారైన నీలం సంజీవ్ రెడ్డి, జీఎంసీ బాలయోగి కూడా రెండుసార్లు లోక్‌సభ స్పీకర్‌గా పనిచేసినప్పటికీ, పదవీ కాలానికి మధ్య కొన్ని సంవత్సరాల గ్యాప్ వచ్చింది. అయితే ఓం బిర్లా గత 5 సంవత్సరాలుగా లోక్‌సభ స్పీకర్‌గా ఉన్నారు. తాజాగా మరోసారి లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. దీంతో బలరామ్ జాఖర్ రికార్డును బ్రేక్ చేశారు.ఓం బిర్లా పాఠశాల దశ నుండే రాజకీయాలను ప్రారంభించారు. 1978-79లో మల్టీపర్పస్ స్కూల్ విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా ఉన్నారు. దీని తర్వాత, కామర్స్ కాలేజీలో విద్యార్థి సంఘం ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చిన బిర్లా, 1987 నుండి 1991 వరకు భారతీయ జనతా యువ మోర్చా కోట అధ్యక్షుడిగా ఉన్నారు. 1987 నుండి 1995 వరకు అతను కోటా కో-ఆపరేటివ్ కన్స్యూమర్ హోల్‌సేల్ భండార్ లిమిటెడ్‌కు ఛైర్మన్‌గా ఉన్నారు. 1993 నుండి 1997 వరకు ఃఏజఓ రాష్ట్ర అధ్యక్షుడిగా, 1997 నుండి 2003 వరకు జాతీయ ఉపాధ్యక్షుడిగా పని చేశారు.ఓం బిర్లా రాజస్థాన్‌లోని కోటా-బంది లోక్‌సభ స్థానం నుంచి ఆయన మూడోసారి లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించారు. బీజేపీపై తిరుగుబాటు చేసి కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే ప్రహ్లాద్ గుంజన్‌పై 41,974 ఓట్ల తేడాతో విజయం సాధించి వరుసగా మూడోసారి పార్లమెంట్‌కు చేరుకున్నారు. ఆర్ఎస్ఎస్ కంచుకోటగా భావించే కోటా ఎన్నికల నియోజకవర్గంలో బీజేపీ మళ్లీ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు పట్టం కట్టింది. కోటాలో వైద్య దావూడియాల్ జోషి తర్వాత మూడుసార్లు అసెంబ్లీ ఎన్నికల్లోనూ, మూడుసార్లు లోక్‌సభ ఎన్నికల్లోనూ గెలిచిన తొలి నాయకుడు కావడం విశేషం. 2003 నుంచి ఓం బిర్లా ఏ ఎన్నికల్లోనూ ఓడిపోలేదు. 2003లో తొలిసారిగా కోటాలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు. 2008లో కోటా సౌత్ స్థానం నుంచి కాంగ్రెస్ నేత శాంతి ధరివాల్‌పై విజయం సాధించారు. 2013లో కోటా సౌత్ స్థానం నుంచి మూడోసారి గెలుపొందారు. 2014లో తొలిసారిగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు అంటే 2019, 2024లో విజయమే రుచి చూశారు. 2019లో బీజేపీ ఆయనను స్పీకర్‌గా చేయడంతో అందరూ ఆశ్చర్యపోయారు. సుదీర్ఘ పార్లమెంటరీ అనుభవం లేకపోయినా ఓం బిర్లా సభను నడిపిన తీరు ప్రశంసనీయం. ఈ క్రమంలోనే ఓం బిర్లా లోక్‌సభ స్పీకర్‌గా రెండవసారి ఎన్నికయ్యారు. ఓం బిర్లా కొత్త, పాత పార్లమెంటు భవనాల్లో పనిచేసిన రికార్డు ఉన్న మొదటి ఓం బిర్లా 1962 నవంబర్ 23న రాజస్థాన్‌లోని కోటాలో జన్మించారు. అతని తండ్రి పేరు శ్రీకృష్ణ బిర్లా, తల్లి పేరు శకుంతలా దేవి. మార్చి 11, 1991న అతను డాక్టర్ అమితా బిర్లాను వివాహం చేసుకున్నారు. వీరికి ఆకాంక్ష, అంజలి బిర్లా అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఓం బిర్లా విద్యాభ్యాసం విషయానికి వస్తే, అతను 1986లో మహర్షి దయానంద్ సరస్వతి విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ పూర్తి చేశారు. బిర్లా మధ్యతరగతి కుటుంబానికి చెందిన వ్యక్తి. అతని తండ్రి శ్రీ కృష్ణ బిర్లా రాష్ట్ర పన్ను శాఖలో ప్రభుత్వ ఉద్యోగి. తల్లి శకుంతలా దేవి గృహిణి. బిర్లాకు 6 మంది సోదరులు, ముగ్గురు సోదరీమణులు ఉన్నారు. అతని ఇద్దరు అన్నలు రాజేష్ కృష్ణ బిర్లా, హరికృష్ణ బిర్లా సహకార బోర్డు ఛైర్మన్‌గా పని చేశారు. బిర్లా భార్య అమిత బిర్లా వృత్తిరీత్యా ప్రభుత్వ వైద్యురాలు. అతని పెద్ద కుమార్తె ఆకాంక్ష వివాహం చేసుకుంది. చార్టర్డ్ అకౌంటెంట్‌గా కొనసాగుతున్నారు. చిన్న కూతురు అంజలి అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్‌లో ఉన్నారు.

# ఆపరేషన్ 'లగోర్'లో ముగ్గురు ఉగ్రవాదులు హతం..!



జమ్మూ:జమ్మూ డివిజన్‌లోని దోడ జిల్లాలో బుధవారం భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. గండోహ్ ప్రాంతంలో ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలను హతమార్చాయి. కాల్పుల్లో సైనికుడు గాయపడగా.. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి చికిత్స. ఎన్‌కౌటర్‌లో జరిగిన ప్రాంతంలో దట్టమైన ప్రాంతంతో పాటు పర్వతాలు ఉన్నాయి. ఇక్కడ భారీ వర్షాలు కురుస్తున్నాయి. ప్రస్తుతం ఇంకా ఆపరేషన్ కొనసాగుతోంది. ఉగ్రవాదుల కోసం దోడా ప్రాంతంలో గత కొద్దిరోజులు నిరంతరంగా బలగాలు సెర్చ్ ఆపరేషన్ చేస్తున్నారు.అనుమానిత వ్యక్తుల సమాచారంపై సమాచారం అందినా.. తనిఖీలు చేపట్టగా లాభం లేకపోయింది. బలగాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టారు. ఈ ఉగ్రవాదులు బలగాలపైకి కాల్పులు జరిపారు. దాంతో బలగాలు సైతం దీటుగా బదులిచ్చింది. దోడా ప్రాంతంలో ఎన్‌కౌంటర్‌పై ఆర్మీకి చెందిన వైట్‌నైట్ కార్ప్స్ సమాచారం అందించబడింది. సైనిక ఆపరేషన్‌కు 'లాగోర్' అని పేరు పెట్టింది. పక్కా సమాచారం మేరకు భాదేర్వా సెక్టార్‌లోని గండోహ్‌లో, పోలీసుల సంయుక్త ఆపరేషన్‌ని నిర్వహించినట్లు తెలుస్తోంది.ఇదిలా ఉండగా.. ఈ నెల 11న అర్ధరాత్రి భదేర్వా తహసీల్‌లోని ఛత్రగలన్‌లోని చెక్‌పోస్టుపై ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఐదుగురు ఆర్మీ సిబ్బంది, ఒక ఎస్పీఓ (స్పెషల్ పోలీస్ ఆఫీసర్) గాయపడ్డారు. 9న రియాసి జిల్లాలో ఉగ్రవాదులు భారీ ఉగ్రదాడికి ఒడిగొట్టారు. కత్రా వెళ్తున్న బస్సుపై ఉగ్రవాదులు దాడి చేశారు. ఇందులో తొమ్మిది మంది భక్తులు మృతి చెందగా.. 50 మంది గాయపడ్డారు. మరుసటి రోజు సాంబాలోని ఓ ఇంటిపై దాడికి దిగారు. ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు పాక్ ఉగ్రవాదులు హతమయ్యారు. వారి నుంచి భారీ స్థాయిలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. జమ్మూ డివిజన్‌లో ఈ మూడు దాడిఘటనల అనంతరం సైన్యం భారీ ఆపరేషన్ జరిగింది. డివిజన్‌లోని వివిధ జిల్లాల్లోని గుర్తింపు, కొండ ప్రాంతాల్లో సోదాలు జరుగుతున్నాయి.

# ఎన్డీఏ ఇండియా కూటమిల మధ్య మరింత ముదరనున్న వార్

హైదరాబాద్ : 18వ లోక్‌సభ సమావేశాలు ఎన్డీఏ, ఇండియా కూటమిల మధ్య వాద ప్రతివాదాలు..చర్చల రచ్చలు..వాకౌట్‌లు..బహిష్కరణలకు వేదిక కానున్నాయనడానికి బుధవారం మూడో రోజు సాగిన సమావేశాల తీరు సంకేతంగా నిలిచాయి. ఎమర్జన్సీపై ఎన్డీఏ, ఇండియా కూటమి మధ్య సాగిన రచ్చ మునుముందు లోక్‌సభ సమావేశాలకు ట్రైలర్‌గా కనిపించింది. లోక్‌సభ తొలి రెండు రోజులు సభ్యుల ప్రమాణ స్వీకారంతో సాగిపోగా, మూడవ రోజు స్పీకర్ పదవి ఎన్నిక కోసం ఎన్డీఏ, ఇండియా కూటమిలు తొలిపోరులో తలపడగా, ఎన్డీఏ స్పీకర్ అభ్యర్థి ఓం బిర్లా మూజువాణి ఓటుతో విజయం సాధించారు. ప్రధాని మోదీ ఓం బిర్లా రెండోసారి స్పీకర్‌గా ఎన్నికవ్వడం పట్ల అభినందనలు తెలిపారు. తర్వాతా అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లు కూడా స్పీకర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ మాట్లాడుతూ సభలో ప్రతిపక్షాలను మాట్లాడనివ్వాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, రాజ్యాంగాన్ని పరిరక్షించాలని సూచించారు. సభా నిర్వహణలో తాము పూర్తిగా సహకరిస్తామని విపక్షం తరపున రాహుల్ గాంధీ స్పీకర్‌కు హామీ ఇచ్చారు. విపక్షం మాట్లాడేందుకు అనుమతించడంతో పాటు భారత ప్రజల పక్షాన తమ ప్రాతినిధ్యాన్ని అనుమతిస్తారనే విశ్వాసం తమకుందని చెప్పారు.

ఎమర్జన్సీ బ్లాక్ డే

చివరగా స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ.. 1975 నాటి ఎమర్జెన్సీ నిర్ణయాన్ని ఈ సభ తీవ్రంగా ఖండిస్తోందని, ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా భారత ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాడిన వారందరినీ సభ అభినందిస్తోందన్నారు. భారతదేశ చరిత్రలో 1975 జూన్ 25వ తేదీ బ్లాక్‌డేగా నిలిచిపోతుందని, ఆరోజు అప్పటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ దేశంలో అత్యవసర పరిస్థితి విధించి, బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంపై దాడి చేశారని ఓం బిర్లా లోక్‌సభలో చేసిన తొలి ప్రసంగంలో పేర్కొన్నారు. దేశ ప్రజాస్వామ్య విలువలను తుంగలోకి తొక్కి, భావ ప్రకటనా స్వేచ్ఛ గొంతు నులిమారని అన్నారు. ప్రజాస్వామ్యానికి భారతదేశం తల్లిలాంటిదనే విషయం యావత్ ప్రపంచానికి తెలుసునని, ప్రజాస్వామ్య విలువలు, దానిపై చర్చకు ఇండియా ఎప్పుడూ మద్దతుగా నిలుస్తుందన్నారు. వాటి పరిరక్షణకు కట్టుబడి ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు. ఎమర్జెన్సీ కాలంలో ప్రాణాలు కోల్పోయిన వారి స్మృత్యర్థం రెండు నిమిషాల మౌనాన్ని ఆయన పాటించారు. ఇందుకు ప్రతిగా కొత్త లోక్‌సభలో ఎమర్జెన్సీ ప్రస్తావనపై విపక్ష నేతలు నిరసన వ్యక్తం చేస్తూ, నినాదాలు చేశారు. స్పీకర్ ప్రసంగానికి అడ్డుతగిలారు. విపక్ష సభ్యుల వైఖరిపై ఎన్డీఏ సభ్యులు మండిపడగా, ఇరు పక్షాల వాదోపవాదాలు, నినాదాలతో సభ దద్దరిల్లింది. దీంతో స్పీకర్ ఓం



బిర్లా సభను రేపటికి వాయిదా వేశారు. అనంతరం పార్లమెంటు బయట ఎమర్జన్సీ రోజులకు వ్యతిరేకంగా ఎన్డీయే నిరసనలు చేపట్టగా, ఇండియా కూటమి సభ్యులు పోటీగా నినాదాలు చేశారు. ఎన్డీఏ నిరసనలో పాల్గొన్న ఎంపీ కంగనారౌనత్ మాట్లాడుతూ తాతలు, తండ్రుల పేరుతో ఓట్లడిగే నేతలు తమ పూర్వీకులు చేసిన తప్పులకు బాధ్యత తీసుకోవాలని ఎమర్జన్సీని ప్రస్తావిస్తూ కాంగ్రెస్ అగ్రనేతలపై విమర్శలు గుప్పించారు. గతంలో తమ తాతలు, తండ్రుల హయాంలో ప్రజాస్వామ్యానికి ఎలా తూట్లు పొడిచేరా స్వయంగా తమ ట్రాక్ రికార్డ్‌ను గురించి పరిశీలించుకోవాలని ఆమె హితవు పలికారు.

## ప్రతిపక్షహోదా కోసం లేక రాయడం సిగ్గుచేటు

అమరావతి,ప్రతిపక్ష హోదా కోసం వైకాపా అధ్యక్షుడు జగన్ స్పీకర్‌కు లేఖ రాయడం సిగ్గుచేటని తెదేపా ఎమ్మెల్యే ఆర్.మాధవీరెడ్డి ఎద్దేవా చేశారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. కనీస అవగాహన లేకుండా జగన్ ప్రతిపక్ష హోదా కోరడం హేయమైన చర్య అన్నారు. మొత్తం సభ్యుల్లో 1/10 వంతు ఉంటేనే ఆ హోదా వస్తుందన్న విషయం కూడా ఆయనకు తెలియకపోవడం బాధాకరమన్నారు. ప్రజల వద్దకు వెళ్లి ముఖం చూపించుకోలేక కుయుక్తులకు తెరలేపారని విమర్శించారు. స్పీకర్ ఎన్నిక రోజు వైకాపా ఎమ్మెల్యేల్లో ఒక్కరూ అసెంబ్లీకి రాలేదన్నారు. ఆరుగురు శాసన సభ్యులను పీకేస్తే తెదేపా ప్రతిపక్ష హోదాను కోల్పోతుందని మీరన్న మాటలు మరిచిపోయారా జగన్?. ముఖ్యమంత్రి అయితేనే అసెంబ్లీలోకి వస్తారా? ప్రజలు మీకు ఓట్లు వేసింది ఎందుకు? మీ నియోజకవర్గ ప్రజల సమస్యలు మీకు పట్టవా? ఇకనైనా జగన్ అధికార భ్రాంతి నుంచి బయటకు రావాలి.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com